RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :227 బుధవారం , డిసెంబర్ 10, 2025, పేజీలు -20 వెల :5/-

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

## రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు

## సిఎం రేవంత్ సమక్షంలో పలు కంపెనీల ఒప్పందాలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూరాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి -మిగతా2లో





## భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు

-రెండో రోజు పెట్టుబడుల వెల్లువ
-ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు
-సిఎం కార్యాలయం వెల్లడి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన -మిగతా2లో



# సినీ పరిశ్రమలకు అండదండలు

**అన్ని రకాల సౌకర్యాల కల్పనకు సిద్ధం**
**సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. -మిగతా2లో

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

## సంగారెడ్డి జిల్లాలో ఘటన
## ఓటమి భయంతో ఘాతుకం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటు చేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు. 2లో

# కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్తాడు

## మైనంపల్లి సంచలన వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. మైనంపల్లి హన్మంతరావు సంచలన కామెంట్స్ చేశారు. మాజీమంత్రి కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్లడం ఖాయం.. అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన -మిగతా2లో



# విజన్ డాక్యుమెంట్-2047 ఓ దిక్సూచి

●అభివృద్ధిలో ప్రత్యేక మార్గం ఎంచుకుంటున్న తెలంగాణ: ఆనంద్ మహీంద్రా
● ప్రపంచానికి హైదరాబాద్ ఒక ఐకానిక్ సిటీ: ఆర్బీఐ మాజీ గవర్నర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్-2047 ఓ దిక్సూచి అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివర్ణించారు. విస్తృత సంప్రదింపులు, నిపుణుల అభిప్రాయ సేకరణ తర్వాతే..ఈ తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047ను -మిగతా2లో




# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

○ మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకట
○ ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
○ స్వాగతించిన ప్రధాని మోడీ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్‘ నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్ల అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడించారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ -2లో

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షలు
ఒక్కో పరీక్షకు మూడురోజుల గ్యాప్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసింది. 2026 మార్చి నెల 14వ తేదీ నుంచి ఏప్రిల్ 16వ తేదీ వరకు పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలంగాణ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ మంగళవారం అధికారికంగా ప్రకటించింది. పరీక్షల నిర్వహణకు సంబంధించి పూర్తి టైమ్‌టేబుల్‌ను విడుదల చేస్తూ, విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. -మిగతా12లో

# నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

●మా వల్లే వందేమాతరానికి అన్యాయం
●కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు ప్రతిపక్షాలపై మండిపడ్డ
●రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో సహనం కోల్పోయిన రక్షణ మంత్రి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** లోక్‌సభలో ‘వందేమాతరం’ గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ సందరరేగా తన ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేశారు. “నన్ను కూర్చోబెట్టేది ఎవరు? ఎవరు కూర్చోబెడతారు?” అంటూ వారిపై విరుచుకుపడ్డారు. “ఏం మాట్లాడుతున్నారు మీరు... కూర్చోండి!” అని గట్టిగా హెచ్చరించారు. -12లో

# జపాన్‌లో భారీ భూకంపం..

రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు
భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు
సునామీ హెచ్చరికలు జారీ!



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు-మిగతా12లో

# విజయ్ సభ వద్ద కలకలం..

## తుపాకీతో సభకు వచ్చిన వ్యక్తి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పుదుచ్చేరిలో నటుడు విజయ్ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) బహిరంగ సభ వద్ద కలకలం రేగింది. సభా ప్రాంగణంలోకి తుపాకీతో ప్రవేశించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అతడిని పార్టీ శివగంగై జిల్లా కార్యదర్శి ప్రభుకు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న -మిగతా12లో

# తెలంగాణలో చలి పంజా..

## గణనీయంగా పెరిగిన చలి తీవ్రత
## సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష‘ ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి.ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల -మిగతా12లో

## సినీ పరిశ్రమలకు అండదండలు

-మొదటిపేజీ **తరువాయి:** ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

## సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

-మొదటిపేజీ **తరువాయి:** ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉరేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్నుమూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మ ృతి చెందారు. ఆయన మరణంతో ఆ వార్డులో పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య రెండుకు చేరిందని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి బాండ్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## కేటీఆర్ మళ్లీ అమెరికా వెళ్తాడు

-మొదటిపేజీ **తరువాయి:** కాళేశ్వరం, ఈ కార్, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మైనంపల్లి అన్నారు. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు విలక్షణమైన తీర్పునిచ్చారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో కోల్పోయిన ఇంకా అధికారంలోనే ఉన్నట్టు ఆ పార్టీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. పది సంవత్సరాల్లో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ సోషల్‌మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం, ఈ కారు, ఇలా అన్నింటా స్కామ్ చేసి పార్టీ ఫండ్‌ను కూడబెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మీడియా సంస్థలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లాలో 240 గ్రామ పంచాయతీలు ఉంటే 15 మంది ఏకగ్రీవమయ్యారన్నారు. స్థానిక సంస్థల్లో 80శాతం స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలోనూ కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.ు

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

-మొదటిపేజీ **తరువాయి:** 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు. గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడించారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026-29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యానాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ అపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.

# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం

-మొదటిపేజీ **తరువాయి:** హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది. మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. రాష్ట్రం రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిన్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిన్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్-2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్- డ్రైడ్ కాఫీ ఎ-లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు క్రైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఏఐ-రెడీ డేటా పార్క్ ప్రకటించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా, పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా పెట్టుబడులకు సిద్దంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్టాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది. ఈ పెట్టుబడులతో కొత్త సంస్థలు.. భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాబోతున్నాయి.. అయితే, పెట్టుబడుల సంఖ్య మరింత పెరగనుంది..

# భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు

-మొదటిపేజీ **తరువాయి:** వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమం÷-తరి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్స్ 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టుందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకేఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి. ఫెర్టిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు. వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ఎ÷-లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది. ఆర్సీసీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్ప్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది. అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు. హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు. గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలానెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు రానున్నాయి ప్రత్యక్షంగా 10 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్లుద్రా ఇండియా (స్పెయిన్) రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550?600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యుఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్-ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ-స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరంటిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్?జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ సంస్థను హైదరాబాద్‌లో స్థాపించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది. మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన?ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌నుపీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి. తెలంగాణ,యూఏఈ,ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు. బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సత్త్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్?సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది. సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు. రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు ఫిఫా ఏఐఎఫ్ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెంట్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు. తెలంగాణను గ్లోబల్ హాకీ హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాలిఫ÷యైర్2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియారోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.

## విజన్ డాక్యుమెంట్-2047 ఓ దిక్సూచి: డిప్యూటీ సీఎం మల్లు

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్-2047 ఓ దిక్సూచి అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివర్ణించారు. విస్తృత సంప్రదింపులు, నిపుణుల అభిప్రాయ సేకరణ తర్వాతే..ఈ తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047ను రూపొందించామని తెలిపారు. మంగళవారం తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2025లో సెషన్లు ముగిశాయి. అనంతరం తెలంగాణ విజన్-2047 డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఈ విజన్ డాక్యుమెంట్ మనందరిది అని స్పష్టం చేశారు. సమ్మిళిత వృద్ధి తెలంగాణ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం ముగియనున్న ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హజరయ్యారు. తెలంగాణ గణనీయమైన వృద్ధి సాధిస్తోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు వెల్లడించారు. ప్రపంచానికి హైదరాబాద్ ఒక ఐకానిక్ సిటీ అని అభివర్ణించారు. దేశంలోనే హైదరాబాద్ అద్భుత ప్రగతి సాధిస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్‌లో భాగస్వామ్యం కావడం తనకు సంతోషకరంగా ఉందన్నారు. చైనా వాంగ్‌డాంగ్‌ను మించి తెలంగాణ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా విద్య, వైద్యంపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి ఆర్బీఐ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు సూచించారు. తెలంగాణ విజన్ చాలా మార్గదర్శకంగా ఉందని మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ ప్రత్యేక మార్గం ఎంచుకుంటోందని ఆయన పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఉండటం తన అదృష్టమని ఆయన చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఈ దేశ భవిష్యత్ అని ఆనంద్ మహీంద్రా అభివర్ణించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రూ. 5, 39, 495 కోట్లు ఎంఓయూలు ద్వారా పెట్టుబడులుగా వచ్చాయి. తొలి రోజు రూ. 2,00,043 కోట్లు.. రెండో రోజు ఇప్పటి వరకు రూ. 2,96,495 కోట్లు పెట్టుబడులుగా వచ్చాయి. పరిశ్రమలు, ఐటీ, పవర్, స్పోర్ట్స్, టూరిజం, ఫారెస్ట్ తదితర రంగాల్లో పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఇక విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రికార్డు స్థాయిలో పెట్టుబడుల్లో ఒప్పందాలు కుదిరాయి. గ్లోబల్ సమ్మిట్‌లో రూ. 3, 24, 698 కోట్ల పెట్టుబడి ఒప్పందాలు కుదిరాయి. ఈ రెండు రోజుల్లో 1,40,500 మంది తెలంగాణ యువతకు ఉపాధి కల్పించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో భారీ ఒప్పందాలు కుదిరాయి. పెట్టుబడులకు స్వర్గధామం తెలంగాణ అని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్ కోసం విద్యుత్ శాఖ పకడ్బందీ ప్రణాళిక అమలు చేసిందని చెప్పారు. ఈ పెట్టుబడులు ఆకర్షించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలుమార్లు ఉన్నతాధికారులతో వరుస సమీక్షలు నిర్వహించారు. అలాగే ఒప్పందాల పురోగతిని ఆయన స్వయంగా పర్యవేక్షించారు. తద్వారా రెండు రోజుల్లోనే చరిత్రలో ఎప్పుడూ లేనంతగా పెట్టుబడులు వెల్లువెత్తాయి. టీఎస్ జెన్‌కో, రెడ్కో సింగరేణి వివిధ కంపెనీలతో భారీ ఒప్పందాలు కుదిరాయి. తెలంగాణ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

-మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్

-ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనది.......జనరల్ అబ్జర్వర్ కార్తీక్ రెడ్డి

సంగారెడ్డి, డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు మంగళవారం కలెక్టెట్ లోని గ్రీవెన్స్ హాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు ఉదయం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, పిమ్మట పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకుఅనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని




అన్నారు.ఎన్నికల సాధారణ అబ్జర్వర్ కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికలలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని, మైక్రో అబ్జర్వర్స్ నిబద్ధతతో అంకితభావంతో పనిచేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు.అన్ని అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శిక్షణ తరగతుల్లో జడ్పీ సీఈవో ఇన్చార్జి డిపిఓ జానకి రెడ్డి,శిక్షణ తరగతుల నోడల్ అధికారి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ , మాస్టర్ ట్రైనర్, మైక్రో అబ్జర్వర్లు, పాల్గొన్నారు.

# వివక్షను జయించి తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన నేత కేసీఆర్

-విజయ్ దివస్ వేడుకల్లో ఎమ్మెల్యే

-కేపీ వివేకానంద...

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9:

సమైక్య పాలనలో అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణ ప్రజలకు స్వరాష్ట్ర సాధన రూపంలో న్యాయం జరిగిన చారిత్రక రోజును గుర్తుచేసుకుంటూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో విజయ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతల్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే వివేకానంద్ తెలంగాణ తల్లి చిత్రపటానికి, బిఆర్ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ "సమైక్య పాలకుల చేతుల్లో తీవ్రంగా నిర్లక్ష్యానికి, వివక్షతకు గురైన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తిరిగి తెచ్చిన నాయకుడు కేసీఆర్ అన్నారు. రాష్ట్ర హక్కుల కోసం చేసిన నిరంతర పోరాటం, చేపట్టిన దీక్షతో నాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటు నిర్ణయం తీసుకున్న రోజు మన విజయ్ దివస్ అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న విజయ్ దివస్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాం" అని స్పష్టం చేశారు. "ప్రపంచ పటంలో తెలంగాణను గర్వంగా నిలబెట్టింది కేసీఆర్ నాయకత్వంలోనే జరిగిందన్నారు. ఆ నాయకుడి దూరదృష్టి, సంకల్పం, పరిపాలనా నైపుణ్యమే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రజలకు నిజమైన రక్షణ కవచం బిఆర్ఎస్ పార్టీ అని, అందరూ ఐక్యంగా ముందుకు



సాగితే తెలంగాణ మరింత బలోపేతం అవుతుంది" అని తెలిపారు. విజయ్ దివస్ వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, బిఆర్ఎస్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాళ్లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు - విజయానికి మెట్టు

-గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సింక్రానీ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెడ్ ప్రవేష్ శర్మ

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 9 తెలంగాణ పత్రిక

విద్యార్థులకు అభిరుచి ఉన్న ఒక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించడం వల్ల కొత్త వాటికి అనుగుణంగా సులువుగా మారవచ్చని, త్వరగా నేర్చుకోవచ్చని సింక్రానీలో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ హెచ్ ప్రవేష్ శర్మ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం విద్యార్థులతో 'వైర్ లెస్ నెట్ వర్కులలో భద్రతా సవాళ్లు, సాంకేతికతలు' అనే అంశంపై ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థి జీవితం నుంచి అనుభవజ్ఞుడైన వృత్తినిపుణుడిగా తన ప్రయాణం యొక్క స్ఫూర్తిదాయకమైన కథనంతో ప్రారంభించి, విద్యార్థులను ప్రశ్నలు అడమని ప్రోత్సహించడమే గాక, చురుకుగా ఉండడం, స్పష్టత కోసం వారిని ప్రేరేపించారు. అభివృద్ధి, రూపకల్పన, విస్తరణ వరకు %-% సాంకేతికత యొక్క మొత్తం జీవితచక్రంలో భద్రత యొక్క ప్రాముఖ్యతను శర్మ నొక్కి చెప్పారు. సైబర్ భద్రత వేగంగా విస్తరిస్తోందని, ప్రభుత్వ రంగంతో పాటు మంచి కెరీర్ అవకాశాలు,




అధిక వేతనంతో కూడిన మంచి డిమాండ్ ఉన్న రంగమని ప్రవేష్ శర్మ తెలియజేశారు. విద్యార్థులు ఇష్టంతో నేర్చుకోవాలని, విస్తృతంగా అధ్యయనం చేయాలని, ఈ రంగంలో రాణించాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. డేటా సైన్స్, కృత్రిమ మేధస్సులతో సంభవిస్తున్న ప్రధాన మార్పును శర్మ అంచనా వేస్తూ, అభివృద్ధి చెందుతున్న ఐటీ ల్యాండ్ స్కేప్ పై లోతైన అవగాహన కల్పించారు. సాంకేతిక పరిజ్ఞానాలను నిరంతరం నేర్చుకోవడం, కొన్నింటిని వదిలేయడం కూడా అవశ్యమన్నారు. సంచార్ సాథీ యాప్ పై ఒక ప్రశ్నకు జవాబిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన డిజిటల్ భద్రతా చర్యలను ప్రవేశపెట్టడానికి



ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రవేష్ శర్మ వివరించారు. డిజిటల్ సాంకేతికతపై అంతగా అవగాహన లేని సామాన్య ప్రజలను సైబర్ బెదిరింపులకు గురిచేస్తున్నట్టు ఆయన గుర్తించారు. సైబర్ భద్రతా సంఘటనలు, సైబర్ దాడులను నివారించడంలో ముందస్తుగా గుర్తించడం చాలా కీలకమని ఆయన స్పష్టీకరించారు. గీతం అక్రిడిటేషన్, ర్యాంకింగ్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె. మంజునాథాచారి అతిథిని విద్యార్థులకు పరిచయం చేయగా, అసిస్టెంట్ ప్రొఫెసర్ షేక్ జానీ బాషా వందన సమర్పణ చేశారు. ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ చెన్నుపాటి సుమంత్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఘనంగా 'విజయ్ దివస్' వేడుకలు

-కేటీఆర్, హరీశ్ రావు పిలుపుతో బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మీయ సమాగమం

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 9 తెలంగాణ పత్రిక

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న విజయ్ దివస్ వేడుకలు పటాన్చెరులో అంగరంగ వైభవంగా జరిగాయి. బీఆర్ఎస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఇన్స్పెక్షన్ బంగ్లా ఆవరణలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాలలు సమర్పించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు కూడా నివాళు లర్పించారు. తరువాత ప్రభుత్వ రూరల్ ఆసుపత్రిలో రోగులకు పళ్ళ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ పరాయి పాలకుల నిరంకుశ



వ్యవహారంలో మన భాష, మన యాసను అవమానించిన రోజుల్లో 'మన నీళ్లు-మన నిధులు-మనకే కావాలి' అని మలిదశ ఉద్యమాన్ని జ్వలింపజేసి, "తెలంగాణ వచ్చాడో-కేసీఆర్ చచ్చుడో" అన్న నినాదంతో ఢిల్లీని కూడా కదిలించిన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ప్రత్యేక రాష్ట్రం సాధించారని గుర్తుచేశారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి తెలంగాణ బిడ్డ విజయ్ దివస్‌ను ఒక పండగలా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కనపెట్టి రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ప్రాణాల్నే పణంగా పెట్టి రాష్ట్రాన్ని తెచ్చుకున్న కేసీఆర్ మాత్రమే తెలంగాణ భవిష్యత్తును



మళ్లీ అభివృద్ధి దిశగా నడిపించగలరని పేర్కొన్నారు. రాబోయేది మళ్లీ తెలంగాణ ప్రజల పార్టీ బీఆర్ఎస్ కాలేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ చైర్మన్ లలిత సోమిరెడ్డి, గడిల శ్రీకాంత్ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తోంటా అంజయ్య, ఐలాపూర్ మాణిక్ యాదవ్, అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, వెలిమెల్ల కౌన్సిలర్ రవీందర్ రెడ్డి, పృథ్వీరాజ్, సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, భరత్, గోవింద్, మిల్క్ రాజు, సత్యనారాయణ, సందీప్ గిరిగోస్వామి, అజ్మత్, మహిళా నాయకులు జయశ్రీ, అజ్మేరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ మాధురి



సంగారెడ్డి, డిసెంబర్ 9(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లా సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అడిషనల్ కలెక్టర్ మాధురి ( రెవెన్యూ )ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అధికారులు, డిఆర్ఓ, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు నరహరి వెంకట్ రెడ్డి వైపే మొగ్గు చూపుతున్న మొట్లపల్లి గ్రామస్తులు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక, (డిసెంబర్, 9)



గత రెండున్నర దశాబ్దాలుగా రాజకీయ చదరంగంలో రాణిస్తూ..ప్రజల హృదయాలలో చెరగని ముద్ర సంపాదించుకున్న రాజకీయ ఉద్దండుడు..మంచితనానికి తాను ఒక నిలువెత్తు నిదర్శనం..కాగా తన సతీమణి నరహరి పద్మను 2019 లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుని.. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మొట్లపల్లి గ్రామాన్ని జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికయ్యేలా..గ్రామాన్ని సుందరీ కరణ చేయడంలో ఆయన పాత్ర కీలకం. దీంతో రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా అవార్డులు తీసుకున్న ఏకైక గ్రామం మొట్లపల్లి కావడం విశేషం. గ్రామంలోని సమస్యలనన్నింటిని పరిష్కరించి..గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ..ప్రజలకు ఏ సమస్య వచ్చిన, ఏ ఆపద వచ్చిన తాను వారి కుటుంబ సభ్యుడిగా అండగా ఉంటూ..ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించే నరహరి వెంకట్ రెడ్డి గెలిస్తేనే గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని భావించి..ప్రజలంతా ఆయన వైపే మొగ్గుచూపడంతో నరహరి వెంకట్ రెడ్డి గెలుపు సునాయాసమని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సాకే డేవిడ్ గారిని గెలిపించి గ్రామాభివృద్ధి కి తోడ్పడండి

-సర్పంచ్ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న బాసు శ్యామల హనుమంతు నాయుడు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మంగళవారం

గద్వాల నియోజకవర్గం గట్టుమండలం బల్గెర గ్రామంలో బిఆర్ఎస్ & బాసు హనుమంతు నాయుడు బలపరిచిన బల్గెర గ్రామ సర్పంచ్ అభ్యర్థి సాకే డేవిడ్ గారి మద్దతుగా ఏర్పాటు చేసిన సర్పంచ్ ఎన్నికల ప్రచార సభలో బాసు శ్యామల హనుమంతు నాయుడు పాల్గొన్నారు. గత 10 సంవత్సరాల నుండి బల్గెర గ్రామానికి ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని,ముఖ్యంగా గ్రామాలోని మౌలిక సదుపాయాలు సి.సి రోడ్లు డ్రైనేజీ నిర్మాణం మంచినీటి సౌకర్యం విద్యుత్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నామని,మరోసారి బల్గెర గ్రామం అభివృద్ధి చెందాలంటే నేను బలపరిచిన అభ్యర్థి సాకే దేవిడు గారిని ఈనెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో బ్యాలెట్ లోని 5వనెంబర్ లేడీ పర్స్ గుర్తుపై ఓటు వేసి,గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. మీ అమూల్యమైన ఓటును ఈ నెల 11-12-2025 నాడు బ్యాలెట్ లోని 5వ నెంబర్ లేడీ పర్సు గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధికమైన భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రూపావతి కిష్టప్ప,నూర్ పాషా,బాసు గోపాల్,పూజారి శ్రీను,హొటల్ రాజు,బాసు బొజ్జయ్య నాయుడు, సుమిత్ర, నాగేష్, రాజు, సామెలు, ఆనంద్, శాంతప్ప, తిమ్మారెడ్డి, బెంజిమెన్, మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

# మద్యం మత్తులో ముగ్గురు యువకులు కత్తులతో పరస్పర దాడులు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మంగళవారం





ముగ్గరికి గాయాలు..ఒకరి పరిస్థితి విషమం కర్నూల్ ఆసుపత్రికి తరలింపు గద్వాల పట్టణంలోని కృష్ణవేణి చౌక్ సమీపంలోని ఒక లాడ్జీలో ముగ్గరు యువకులు ఆర్ధరాత్రి వరకు మద్యం సేవించి మాట,మాట పెరిగి ఒకరిపై ఒకరు కత్తులతో పరస్పర దాడులు చేసుకున్నారు..ఈ దాడుల్లో ముగ్గరు యువకులకు గాయలు కగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూల్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది..పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది...

# దీక్షా విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నఅలంపూర్ ఎమ్మెల్యే విజయుడు





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మంగళవారం

ఈరోజు అలంపూర్ చౌరస్తాలోని ఆర్.కిషోర్ గారి కార్యాలయం నందు దీక్ విజయ్ దివాస్ సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలభిషేకం చేయడం జరిగినది. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గారు మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ గారు స్వరాష్ట్రం కోసం 11 రోజులు ఆమరణ దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచిన రోజు అని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వెలువడి, తెలంగాణ ప్రజల ఆకాంక్షల సాకారానికి తొలి అడుగు పడ్డ చారిత్రక రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# పువ్వాడ నగర్ సర్పంచ్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ అభ్యర్థి ఎస్.కే సిద్దయ్య గెలుపు ఖాయంగా

-టూత్ పేస్ట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించ ప్రార్థన





ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 9 (తెలంగాణ పత్రిక)

రఘునాథపాలెం మండలం: పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్కే సిద్దయ్య ప్రచారంలో దూసుకెళ్తూ విజయమే లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి సర్పంచ్ అభ్యర్థి సిద్దయ్య గెలుపే ధ్యేయంగా పనిచేస్తూ వాడ వాడల ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని సిద్ధయ్య వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రచారంలో పాల్గొన్న నాయకులు తొగరు భాస్కర్, కర్నే రాములు, 5వ వార్డు మెంబర్ జంగాపల్లి ప్రసాద్ బీరువా గుర్తుపై గెలిపే ద్యేయంగా ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఈ కార్యక్రమంలో వడ్డేడి జనార్ధన్, మేడికొండ సురేష్, మెట్టు నాగేశ్వరరావు, కొరివి శ్యామ్, తూముల ఇన్నయ్య పువ్వాడ ఉదయ నగర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎన్నికల అభ్యర్థి వార్డు మెంబర్ల కోసం ప్రచారంలో పాల్గొన్నారుద

# గ్రామ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పని చేయాలి తిప్పడం పల్లిలో మార్కెట్ చైర్మన్ రైమతుల్లా



వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 9

ఆత్మకూరు మండల పరిధిలోని తిప్పడం పల్లి గ్రామంలో ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అశోక్ సింగ్ సతీమణి నాగరాణికి బిఆర్ఎస్ బిజెపి పార్టీలు మద్దతిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరు మార్కెట్ చైర్మన్ రైమతుల్లా అన్నారు తిప్పడం పల్లి ప్రాంతం అభివృద్ధిలో భాగంగా బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగరాణికి మద్దతిస్తూ గ్రామ సర్పంచ్ గా ఆమెను గెలిపించుకుంటామని ప్రజలందరూ హామీ ఇస్తున్నారని వారు పేర్కొన్నారు తిప్పడంపల్లి ప్రాంతానికి మా నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచ్ బుచ్చన్న ఉప సర్పంచ్ రామ్చంద్రి రాము శంకర్ తిరుపతన్న లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# దాసరిపల్లి గ్రామ మ్యానిఫెస్టో విడుదల

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక )మంగళవారం

దాసరిపల్లి గ్రామంలో బి.ఆర్.ఎస్ గద్వాల ఇన్చార్జి బాసు హనుమంతు నాయుడు బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి ఇద్దుం గోవింద్ ఊరి ప్రజలందరి సమక్షంలో గ్రామానికి చెందిన హామీల మ్యానిఫెస్టో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా నా ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గెలిచిన రోజు నుండి ఊరికి సేవ చేయడంలో నా కృషి చేస్తానని ఇద్దుం గోవింద్ అన్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బత్తలయ్య, అవనిశ్రీ, ఆంజనేయులు, రాముడు, జయసింహ చారి, మనోహర్, గుడిసె గోవింద్ , హనుమంతు, బొజ్జన్న, పుండుకూర సర్వేష్, ఇద్దుం శీన్, భజరన్న, బత్కన్న హన్మంతు, దర్ సాబ్, భీముడు, తదితరులు పాల్గొన్నారు. దాసరిపల్లి గ్రామ మానిఫెస్టో గురుకుల ప్రవేశ పరీక్షకు మెటీరియల్ పంపిణీ. గ్రామానికి ఒక గ్రంథాలయం ఏర్పటు గ్రామంలో పెద్దలు నిర్ణయించిన శ్మాశాన స్థలం కోసం ఐదు లక్షల డబ్బులు. దాసరిపల్లి నుండి బిజ్వారానికి విద్యార్థులకు వ్యాన్ సౌకర్యం. గ్రామంలోని ప్రతి వీధికి వీధిలైట్లను ఏర్పాటు. ప్రతి నెల పశువుల వైద్యుడితో వైద్యం. విద్య కొరకు ప్రత్యేక చొరవ ప్రభుత్వ పథకాలు అందరికీ తెలిసేలా నోటీసు బోర్డులు ఏర్పాటు. పోలీసుల సహకారంతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు. గ్రామంలోని విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ప్రోత్సాహకాలు.గ్రామ సమస్యల పరిష్కారానికి పెద్దమనుషుల కమిటీ ఏర్పాటు. గ్రామంలో అత్యవసర అవసరాల కోసం గ్రామ నిధిని ఏర్పాటు. పలు ఎన్జీవోల సహకారం తీసుకొని గ్రామంలో అభివృద్ధికి సంబంధించి నటువంటి పనులు చేయిస్తాం. ప్రతి నెల హెల్త్ క్యాంపులు. పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణానికి కృషి. గ్రామంలో విద్యావంతులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులతో సలహాల కమిటీ. అంగన్వాడి భవనాల నిర్మాణానికి కృషి. ప్రతి సంవత్సరం గ్రామానికి చెందిన వారికి ఉత్తమ రైతు, ఉత్తమ విద్యార్థి, అవార్డుల ప్రధానం. గ్రామ కమిటీలో మాజీ సైనికులకు మరియు జిల్లా, రాష్ట్రస్థాయిలో సేవ చేసిన వారికి ప్రత్యేక గౌరవం. గ్రామంలో పారిశుద్ధం కోసం ప్రత్యేకంగా చొరవ గ్రామంలో యువకుల చేత నెలకు ఒకసారి శ్రమదాన కార్యక్రమం,సుంకులమ్మ గుడి నుండి వాగు వరకు మురికి కాలువల నిర్మాణం.



దేవాలయం నుండి స్మశానం వరకు మురికి కాలువల నిర్మాణం. ప్రతి నెల పోలీసుల చేత అవగాహన సదస్సు ఉంగరం గుర్తుకు ఓటు వేద్దాం మనందరి ఆకాంక్షల ప్రకారం ఊరిని అభివృద్ధి చేసుకుందాం.

# గ్రామాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం : దయాకర్‌రెడ్డి

-వెదుళ్ళచెర్వులో సాలె ఈరమ్మ, బాలాజీ నగర్ తండాలో రమావత్ రమణను గెలిపించాలని పిలుపు

-తిరుమలాయపాలెం మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఇన్‌చార్జి విస్తృత ప్రచారం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని, గ్రామాలను ప్రగతిపథంలో నడిపించే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని వెదుళ్లచెర్వు, బాలాజీనగర్ తండా పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... వెదుళ్లచెర్వులో సీపీఐ(ఎంఎల్) మద్దతుతో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాలె ఈరమ్మను, బాలాజీనగర్ తండాలో కాంగ్రెస్ అభ్యర్థి రమావత్ రమణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని ఆయన తెలిపారు. పేదలకు ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలను కాంగ్రెస్ ఇప్పటికే అమలు చేసి చూపించిందని దయాకర్‌రెడ్డి గుర్తు చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు, రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం



పూర్తి నిబద్ధతతో ఉందన్నారు. ఈ సంక్షేమ పథకాలు కేవలం మాటలు కావు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న హామీలు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ , మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, జడల నగేష్ గౌడ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంటకుర్ద్ గ్రామంలో ఈరోజు చివరి రోజు కాబట్టి ప్రచారం సర్పంచ్ అభ్యర్థి వెంకటేష్ తన గ్రామ ప్రజలతో ప్రచారం

తెలంగాణ పత్రిక బోధన్. మండలం. డిసెంబర్ 9.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెంటకుర్ద్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి వెంకటేష్ ఎన్నికల అధికారి కేటాయించిన ఎన్నికల అధికారి కేటాయించిన సమయంలో ఆయన నియమ నిబంధనలకు అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు ఓటర్లకు తనకు గూర్చిన ఓటర్లకు తనకు తనకిచ్చిన గుర్తుతో ఓటర్లను తన ఓటు కేసు గెలిపించాలని తప్పనిసరిగా గ్రామని అభివృద్ధి చేస్తానని ఆయన చెప్తున్నారు నాకు ఓటు వేసే గెలిపించాలని. ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని శాంతి భద్రతలను కలుపుకొని పోవటంలో తాను ముందుంటానని ఆయన చెప్పడం జరిగింది



# గీతా విద్యాలయంలో ఆకట్టుకున్న మాక్ సర్పంచ్ ఎలక్షన్

చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 9

నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలోని గీతా విద్యాలయంలో మంగళవారం మాక్ సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించారు. పిల్లలు సర్పంచులుగా వార్డు సభ్యులుగా పోటీ చేయడం....ఓటర్లుగా ఐడి ప్రూఫ్లతో వచ్చి ఓటు వేయడం అచ్చు సర్పంచ్ ఎలక్షన్ కు ఏమాత్రం తీసుపోలేదు. ఒక్కసారి గా చూస్తే నిజంగా ఎలక్షనేమో అనిపించింది. ఎన్నికల అధికారులు... నామినేషన్ల ప్రక్రియ విత్డ్రాలు, స్క్రూట్నీ ... అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం... ప్రచారాలు... సర్పంచి వార్డు సభ్యులకు వేరువేరుగా బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ బూతులు, అందులో అధికారులు స్వస్తిక్ గుర్తుతో అభ్యర్థి గుర్తుకు ఓటు వేయడం ఇలా



అన్ని ఎలక్షన్ ను తలపించాయి. పాఠశాల స్థాయిలో ఇలాంటి మాక్ సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించడం చాలా అరుదు.... ఇలాంటి వాటి వలన పిల్లలకు ఎలక్షన్ పైన పోతే అవగాహన ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో వారు తల్లిదండ్రులకు కూడా ఎలక్షన్



అంటే ఏంటో వివరిస్తారు. అంటే ఏంటి ఓటు విలువ ఏంటి అనే అంశాలను కూడా పిల్లలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దేశ నిర్మాణంలో ఇది కూడా ఒక భాగమే ఇలాంటి మాకు సర్పంచ్ ఎలక్షన్ నిర్వహించిన గీతా విద్యాలయం కరస్పాండెంట్ నరసింహ చారి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# ఓటు హక్కు వినియోగంపై అవగాహన

చండూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 9

చండూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎలక్షన్స్ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఓటును సరైన పద్ధతిలో ఉపయోగించుకోవాలని, ప్రజలకు మంచిగా సేవ చేసే ప్రజాప్రతినిధులను మాత్రమే ఎన్నుకోవాలని ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే సరైన ఓటు వినియోగం అవసరం అని ఎలక్షన్స్ వాచ్ కమిటీ నేషనల్ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు తన యొక్క సందేశంలో ఓటు విలువను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్కి మండల అభివృద్ధి అధికారి బి. యాదగిరి, మండల తహసిల్దార్ రవికాంత్. మండల విద్యాధికారి



ఊటుకూరు సుధాకర్ రెడ్డి, జలసాధన సమితి చైర్మన్ దుశ్చర్ల సత్యనారాయణ, పాఠశాల హెడ్ మాస్టర్ కోటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల్ జిల్లాకలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన

-అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



# జనరల్ స్థానాలలో బరిలో ఉన్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి

-మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలు సర్పంచ్ సీట్లను అత్యధికంగా కైవసం చేసుకోవాలి
-పార్టీ పరంగా టికెట్ లు ఇస్తామన్న పార్టీలు ఇప్పుడు ఎవరు నోరు మెదపడం లేదు
-కాంగ్రెస్, బిజెపిలకు మాట మార్చడంలో, మోసం చేయడంలో ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవు
-ఈనెల 15న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడిస్తాం
-విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వేముల మహేందర్ గౌడ్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక,(

బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ జిల్లాలోని బీసీలకు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి బీసీలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవన్ లో జరిగిన సమావేశంలో, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్ లలో జరిగిన బహిరంగ సభలలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడలేదని, బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా..అని ఆయన ప్రశ్నించారు. కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీని కలిసిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటును స్తంభింపజేసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని, పార్లమెంట్ నడుస్తున్నందున పార్లమెంట్ లో కార్యాచరణపై ఎందుకు చర్చించలేదో బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లును తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి, కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవా చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 5,380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతంకు తగ్గించడం వలన కేవలం 2,300 సర్పంచ్ సీట్లు మాత్రమే బీసీలకు వచ్చాయని, ఇలా బీసీలను మోసం చేశారని, రాజకీయ పార్టీలు




బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ, తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి జిల్లా నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని వేముల మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.

# చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కావటి రజిత - రవి కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక(

భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావటి రజిత - రవి కత్తెర గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా అత్యధిక మెజారిటీతో గెలిపించండని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కావటి రజిత - రవి గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల నిర్వహించారు. ముందుగా చెల్పూర్ బస్టాండ్ సెంటర్ నుండి కాపువాడ(మొరంగడ్డ) మీదుగా రామాలయం సెంటర్ వరకు భారీ ర్యాలీ తీశారు. అభ్యర్థితో కలిసి ఎమ్మెల్యే ప్రచార రథంపై నుండి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. బస్టాండ్ సెంటర్, కాపువాడ మరియు రామాలయం సెంటర్ లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... చెల్పూర్ గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తోనే సాధ్యమన్నారు. చెల్పూర్ గ్రామాన్ని జెన్కో మరియు సింగరేణి నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రూ. 5 కోట్లతో జెన్కో నిధులతో చెల్పూర్ లో మోడల్ బస్టాండ్ నిర్మాణ పనులకు కొద్దిరోజుల కిందటే శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. కర్నాలకుంట శివారు భూములను రైతులకు త్వరలోనే పట్టాలను



అందించే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. రూ. 2 కోట్లతో చెల్పూర్ నుండి బొబ్బలోని పల్లి వరకు బీటీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.50 లక్షలతో కుందూరుపల్లి నుండి ఎర్ర చెరకు వరకు రోడ్డు నిర్మాణ పనులు, రూ. 41 లక్షలతో చెల్పూర్ నుండి కుందూరుపల్లి వరకు సెంట్రల్ లైటింగ్ పనులు, ఎస్సీ కాలనీలో అంగన్వాడీ భవనం, మహిళా సమాఖ్య భవనము, 1000 క్వార్టర్స్ లో పిరమిడ్ ధ్యాన కేంద్రం, కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ గోడ, ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు, శివాలయం, రామాలయం లకు ప్రహరీ గోడ, నల్లకాలువ పూడిక తీత పనులు మరియు 92 ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఎన్నికల్లో కావటి రజిత - రవి కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, రాబోయే రోజుల్లో చెల్పూర్ ను నియోజకవర్గంలోనే మోడల్ విలేజ్ గా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# మన రోజువారి అవసరాలే మానవహక్కులు

-మానవ హక్కులను ప్రభుత్వాలు గౌరవించాలి,రక్షించాలి,నెరవేర్చాలి
- ఇతరుల హక్కులకు భంగం కలగకుండా, చట్టాలను పాటించాలి
-బాలల హక్కుల పరిరక్షణ తోనే మానవాభివృద్ధి

కోదాడ : డిసెంబర్ 09(తెలంగాణ పత్రిక)

డిసెంబర్ 10, మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా బడుగుల సైదులు సామాజిక ఆర్థిక విశ్లేషకులు కోదాడ వ్యక్తులు ఇతరుల హక్కులకు భంగం కలగకుండా, దేశంలో అమలులో ఉన్న చట్టాలను నిబంధనలను పాటించినప్పుడు మాత్రమే మానవ హక్కులు రక్షించబడతాయని డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సామాజిక ఆర్థిక విశ్లేషకులు బడుగుల సైదులు పత్రికా ప్రకటన ద్వారా అభిప్రాయపడినారు.ప్రభుత్వాలు మానవ హక్కులను గుర్తించాలి, గౌరవించాలి, నెరవేర్చడానికి, వాటిని రక్షించడానికి సరైన చర్యలు, చట్టాలు చేసి చిత్తశుద్ధితో అమలు చేయాలని తెలిపినారు.1948వ సంవత్సరం డిసెంబర్ 10వ తేదీన యుఎన్ఓ మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన ఆమోదించిన సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు హక్కుల గురించి అవగాహన కల్పించబడాలి, ప్రతి మనిషి జీవించే హక్కు, హింస నుండి స్వేచ్ఛగా, భావవ్యక్తీకరణ , పనిచేసే, న్యాయాన్ని పొందే , విద్యా, ఆరోగ్యం, మనిషిగా రోజువారి దైనందిన జీవితంలో మానవ హక్కులు అవసరాలుగా కల్పించబడాలని పేర్కొన్నారు. ప్రపంచ జనాభాలో పిల్లలు, వృద్ధులు, మహిళలు, దుర్బల వర్గాల ప్రజలు సార్వత్రికంగా సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, పని ,ఆరోగ్యం విశ్రాంతి, వ్యక్తీకరణ, గౌరవాన్ని పొందే విధంగా, ప్రజల ప్రాథమిక అవసరాలుగా ప్రభుత్వాలు గుర్తించి , అమలు చేయడానికి మానవ వనరుల కమిషన్ బాధ్యత గా కృషి చేయాలని తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణకు అడ్డంకులు, ప్రతికూలతలు వ్యతిరేకంగా ఉన్న సమాజంలో వివక్షత, పేదరికం, అజ్ఞానం, ప్రభుత్వాల అణచివేత, నేరహింస ప్రవృత్తి, చట్టాలపై అవగాహన లేకపోవడం, వీటితోపాటు సామాజిక ఆర్థిక సాంఘిక అసమానతలు సంబంధించిన నిరోధకాలను తొలగించటం, వీటితోపాటు ప్రజలకు ఆర్థిక స్వావలంబన, మానవ వనరుల అభివృద్ధి, ముఖ్యంగా యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగం, ఆరోగ్యం అందించడం, మానవ హక్కుల పరిరక్షణకు దేశంలోని ఎన్ హెచ్ ఆర్ సి అనుకూలంగా చట్టాలు చేయడంతో పాటు చిత్తశుద్ధితో అమలు చేయడం, ప్రజల భాగస్వామ్యాన్ని కల్పించడం చాలా ముఖ్యమని తెలిపినారు.మానవ హక్కుల సాధనలో విద్యాసంస్థల పాత్ర చాలా కీలకమైనది. నేటి బాలలే రేపటి పౌరులు. విద్యాసంస్థలలో బాలల హక్కులు పరిరక్షించబడాలి. బడి ఈడు పిల్లలు ఉత్పత్తి ,కర్మగారాల, బానిసత్వ పనిలో లేకుండా, బడిలోనే ఉండేటట్లు చూడాలి . పిల్లలలో పాఠశాల దశ నుండే మానవ హక్కులు ,విధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. విద్య ప్రాధాన్యత, బాల్య



వివాహాలు మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, ప్రభుత్వ చట్టాలు నిబంధనలు అమలు, అత్యవసర సమయంలో న్యాయం పొందటానికి సూచనలు సలహాలు అందించే సంస్థల కమ్యూనికేషన్, మానవ హక్కుల సంబంధించిన విద్యా విషయ పరిజ్ఞానం అందించాలని, అవగాహనను పెంపొందించాలని తెలిపారు. విద్యాసంస్థలలో వివక్షత లేకుండా, బాల బాలికలకు రక్షణ, నాణ్యమైన విద్య, భావ ప్రకటన స్వేచ్ఛ, శారీరక మానసిక అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చే విధంగా , బాలల హక్కుల పరిరక్షణకు విద్యాసంస్థల యాజమాన్యాలు తగిన చర్యలు తీసుకోవాలి.

# అయ్యప్ప “సన్నిధి” దుర్గామాతగా “శ్రీనిధి”





విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 9, తెలంగాణ పత్రిక

అయ్యప్ప సన్నిధిలో శ్రీనిధి దుర్గామాత అవతారం ఎత్తి అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.. నిజామాబాద్ గంగస్థాన్ 1 లో శ్రీకరి అపార్ట్ మెంట్ లో 18వ సారి మాల దారణ చేసిన దేవర్ల రాజశేఖర్ గురుస్వామి నివాసంలో ఈ అద్భుతదృశ్యం ఆవిష్కృతం అయ్యింది.. రాజశేఖర్ గురుస్వామి నిర్వహించిన ఋషితుల్య పూజలో ఎడ్ల శ్రీకాంత్ పటేల్ కూతురు ఎడ్ల శ్రీనిధి పటేల్ అమ్మవారి వేశాధారణ వేసి అందరి దృష్టిని ఆకర్షించింది.. అయ్యప్ప స్వాములు అంతా చూసి ఎవరి కూతురు అని అడిగే పరిస్థితి వచ్చింది.. త్రిశూలం చేతపట్టి తన అభినయంతో అబ్బుర పరిచింది శ్రీనిధి.. శ్రీనిధి వేసిన అమ్మవారి అవతారం చూసి అంతా అభినందించారు.. అచ్చం దుర్గామాతలా ఉందనే మన్ననలు పొందింది శ్రీనిధి.. తండ్రి శ్రీకాంత్ కూడా అయ్యప్ప మాలలో ఉండటంతో వారి ఇంట్లో భక్తి పారవశ్యం వెల్లివిరుస్తోంది...ద

# వైన్ షాపు ను తొలగించాలంటూ రోడ్డుపై ధర్నా

-కాలేజీలు దేవాలయాలు ఉన్న చోటు నుండి వైన్స్ ను తీసివేయాలి.
- ఎక్సైజ్ శాఖ వెంటనే కృష్ణ వైన్స్ ను తొలగించాలి.



హుజురాబాద్ డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కాలేజీ రోడ్ లోని మురళి టాకీస్ ఏరియా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వైన్ షాపును వెంటనే తొలగించాలని మహిళలు, ఏరియా ప్రజలు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అ ప్రాంత ప్రజలు మాట్లాడుతూ ఈ ఏరియాలో గత 30 ఏళ్లుగా ఎలాంటి వైన్ షాపులు ఏర్పాటు చేయలేదని ఈ ప్రాంతం ఎక్కువగా కుటుంబాలు నివసించే ప్రాంతం అని అలాగే డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల, పాఠశాలలు, దేవాలయాలు ఉండే ఏరియా అని నిత్యం మహిళలు, విద్యార్థులు ఇదే రహదారి వెంబడి వెళ్తారని, అధికారులు ఎలా లైసెన్సులు ఇచ్చారని ఈ వైన్ షాప్ వల్ల కాలనీలో ఎక్కడపడితే అక్కడ మలవిసర్జన చేస్తున్నారు అని అన్నారు. ఈ ప్రాంతం నుండి వైన్ షాప్ ను తొలగించాలని జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ వారికి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని వెంటనే ఈ ప్రాంతం నుండి వైన్ షాప్ ను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు కాలనీవాసులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రావిశెట్టి రజిత ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

ఐ- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,తెలంగాణ పత్రిక,( డిసెంబర్, 9)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరచిన రావిశెట్టి రజిత ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని కెసిఆర్ చేసిన అభివృద్ధి పనుల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గూరి తిరుపతిరావు. భి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 20 రూపాయలకి 2లక్షలు ప్రమాద బీమా

హుజురాబాద్ డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)




జమ్మికుంట నుండి వారణాసి 1125 కిమి వరకు బైక్ పై క్యాంపెయిన్ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (%ూమీద్%) 20 రూపాయలకి 2లక్షలు ప్రమాద బీమా పై అవగాహన కల్పించిన జమ్మికుంట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ సర్వీస్ ఏజెంట్ సమ్మెట అచ్యుత్. ప్రయాణం లో మహా రాష్ట్ర మధ్య ప్రదేశ్ మీదుగా వారణాసి వరకు లారీ ఆటో బస్ బైక్ డ్రైవర్ లు అందరికి అవగాహన కల్పించారు. ఇటువంటి ఇన్సూరెన్స్ ఒకటి ఉంది అని డ్రైవర్స్ కి తెలీదు అని తాము తప్పకుండా ఈ ప్రమాద బీమా చేసుకుంటాము అని తెలిపారు. ఈ ప్రయాణానికి సహకరించిన బ్యాంకు సిబ్బందికి మరియు మేనేజర్ బి దొర స్వామి నాయక్, దేవునిరి కిరణ్ కి అచ్యుత్ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీమతి తూము అంజమ్మ సా లం పాడు క్యాంపు గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీలో నిల్చున్నారు




తెలంగాణ పత్రిక బోధన్ డిసెంబర్. 9.

నిజాంబాద్ జిల్లా సాలూరు మండలంలోని సాలంపాడు క్యాంప్ గ్రామస్తురాలైన శ్రీమతి తూము అంజమ్మ గతంలో కూడా సర్పంచిగా చేసిన అనుభవం ఉంది సాలంపాడు గ్రామంలో ఉన్న ప్రజలందరికీ అందుబాటులో ఉంటారని తమ గ్రామ అభివృద్ధి తమ వంతు కృషి ఉంటుందని గతంలో కూడా సర్పంచిగా చేసినటువంటి అనుభవం ఉన్న వ్యక్తిని గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు మరియు కరెంటు స్తంభాలకు సంబంధించిన ఎటువంటి పనులు పెండింగ్లో ఉన్న వాటిని గెలిచిన అనంతరం పనులు పూర్తి చేయిస్తానని సానంపాడు క్యాంపు ప్రజల ఆశీస్సులు నాకు ఎల్లప్పుడూ ఉండాలని నన్ను ఓటు వేసి గెలిపిస్తే తప్పనిసరిగా పనులు పూర్తి చేయిస్తా మీ అందరికీ అండదండలుగా నేను మీ వెంటే ఉంటాను అటు శాంతిభద్రతలను కలుపుకొని పోవటంలో తమ వంతు బాధ్యతగా తీసుకొని తమ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో నేను ముందుంటాను సర్పంచ్ అభ్యర్థి తూము అంజమ్మ మాట్లాడుతూ తమ చివరి రోజు ప్రచారం లో మహిళలందరిని కలుపుకొని. వార్డులలో ప్రచారం నిర్వహించారుద

## సాలంపాడు క్యాంపు గ్రామపంచాయతీ జనరల్ మహిళా రావడంతో ఆవుల శ్రీలక్ష్మి. బాలకృష్ణారెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు

తెలంగాణ పత్రిక బోధన్. డిసెంబర్. 9.



నిజామాబాద్ జిల్లా సాలూరు మండలంలోని సాలంపాడు గ్రామానికి చెందిన ఆవుల శ్రీలక్ష్మి బాలకృష్ణారెడ్డి. తన గ్రామం నుండి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు అవుల శ్రీలక్ష్మి తన గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతనాని అన్నారు ప్రభుత్వ ఎన్నికల అధికారి తనకు కేటాయించిన ఉంగరం.గుర్తుతో ఈరోజు మొదటి రోజు ప్రచారం కావడంతో ఆమెతమ కాలనీలో మహిళలతో క లసి ప్రచారం మొదలుపెట్టారు గ్రామ అభివృద్ధి మరియు డ్రైనేజీ సీసీ రోడ్లు ఏవైతే తమ గ్రామంలో పెండింగ్లో ఉన్న పనులు విద్యుత్ స్తంభాలు కానీ మరి ఇతర ఏ సమస్య ఉన్న నేను గెలిచిన తక్షణమే వాటి సమస్య పరిష్కరిస్తాను వాటిని తన వంతుగా బాధ్యత తీసుకొని నా గ్రామ అభివృద్ధికి తోడు పడతానని గ్రామంలో శాంతిభద్రతలను కలుపుకొని పోవటం మరి ఎటువంటి సమస్య వచ్చినా నేను పరిష్కరిస్తానని గ్రామం నుండి దయచేసి నాకు ఓటు వేసి గెలిపించాలని గ్రామం కోసం ఎల్లప్పుడు సహాయ పడతానని ఆమెచెప్పారు

## ఎన్నికల ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనది

# జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని,పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్థంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. మంగళవారం జోగిపేట ఎన్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత నిర్వహించిన శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి తావివ్వకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా సరిచూసుకుని తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్




కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను పీఓలు క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచు కోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలని కోరారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు



సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి పాండు,ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రెండవ దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించిన అందోల్, పుల్కల్,చౌటకూర్, రాయికోడ్, వట్ పల్లి, ఝురాసంగం. కోహిర్,మునిపల్లి, మొగడం పల్లి,జహీరాబాద్ మండలాల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు.

## వీణవంక లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు





తెలంగాణ పత్రిక,డిసెంబర్ 09, వీణవంక ప్రతినిధి

4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ తల్లి, ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ గారు జన్మదినం సందర్భంగా వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,లు మాట్లాడుతూ.. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తించి, విద్యార్థుల ఆత్మబలిదానాన్ని చూసి చలించిపోయినటువంటి తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారు తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగింది కెసిఆర్ లాంటి నాయకుల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాలేదు దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను టిఆర్ఎస్ పార్టీని తప్పుదోవ పట్టించి విద్యార్థుల ఆత్మహత్యలకు కెసిఆర్ ఏ కారణము ఎలాంటి రాజకీయ లాభాపేక్ష లేకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఆనాటి యుపిఏ ప్రభుత్వ చైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధి గారికి తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.దఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,మార్కెట్ డైరెక్టర్ లు మాదాసు సునీల్, ఎండీ రషీద్,మాజీ సర్పంచ్ లు మ్యాక వీరయ్య, చిన్నాల ఐలయ్య, నాయకులు ఈదునూరి పైడి కుమార్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, అడిగొప్పుల సంపత్ గ్రామ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, బండారి లక్ష్మణ్,కట్కూరి ఉపేందర్ రెడ్డి,గాజుల శ్రీనివాస్, మోటం శ్రీనివాస్, ఎండీ రజాక్ అవాల రామకృష్ణ, ఒరేం అఖిల్ తదితరులు పాలుగోన్నారు

# వీణవంకలో భద్రతా బలోపేతం

## ఏసీపీ మాధవి నేతృత్వంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్






తెలంగాణ పత్రిక, డిసెంబర్ 09,వీణవంక ప్రతినిధి

ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో చట్టం %-% సువ్యవస్థ కోసం పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో మంగళవారం భారీగా పోలీసు బలగాలతో వీణవంక, రెడ్డిపల్లి, చల్లూరు గ్రామం లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఏసీపీ మాధవి ఆధ్వర్యంలో సాగిన ఈ మార్చ్‌లో , వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి పాటు పోలీసు అధికారులు, రిజర్వ్ సిబ్బంది, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ప్రధాన వీధులు, కాలనీలు, రద్దీ ప్రాంతాల మీదుగా సాగిన ఈ మార్చ్ ప్రజల్లో నమ్మకం, నిశ్చింతను కలిగించింది. అవసరమైతే ఎప్పుడైనా సత్వర చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నారని ఏసీపీ మాధవి తెలిపారు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసే అసాంఘిక కార్యకలాపాలు, బెదిరింపులు, డబ్బు, మద్యం పంపిణీ వంటి సమస్యలపై ప్రత్యేక నిఘా పెట్టినట్టు హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎవ్వరినీ విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు. అటు ప్రజలు కూడా తమ భద్రత కోసం పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు, కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. “ఎన్నికలు సామూహిక పండుగ శాంతియుతంగా నిర్వహించుకోవడం అందరి బాధ్యత” అని ఏసీపీ మాధవి పిలుపునిచ్చారు. స్థానికులు పోలీసుల చర్యలకు ప్రశంసలు తెలియజేస్తూ, ఇలాంటి భద్రతా ఏర్పాట్లు ప్రజలకు ధైర్యం నిస్తాయని అభిప్రాయపడ్డారు.

# పాములపహాడ్ అందరి నోట ఒకటే మాట.. ఉంగరం.. ఉంగరం.. ఉంగరం..

**-అంజయ్యకు ప్రజలలో పెరుగుతున్న ఆదరణ**

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 9:(తెలంగాణ పత్రిక):-

గ్రామం అభివృద్ధి పథకంలో దూసుకు వెళ్లాలంటే మాట తప్పని, మడమ తిప్పని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కునుకుంట్ల అంజయ్య ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని పలువురు గ్రామ ప్రజలు కోరారు. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని పాములపహాడ్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కునుకుంట్ల అంజయ్య ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పలు కాలనీలలో గడప గడప ఎన్నికల ప్రచారాన్ని జోరుగా కొనసాగించారు ఉంగరం అభ్యర్థి అంజయ్య. గ్రామంలోని సమస్యలను, చేయాల్సినటువంటి అభివృద్ధిని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నేను పుట్టి పెరిగిన గడ్డకు రుణం తీర్చుకునే అవకాశాన్ని కల్పించాలని, గ్రామ అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించి, ఒక్కసారి అవకాశం ఇవ్వండి, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు.నా యొక్క ఉంగరం గుర్తుపై మీయొక్క అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. చేసే పనిలో పట్టుదల మాటలో విశ్వాసం అభివృద్ధి తన ఆశయం అన్నారు. నేను ఒక వ్యవసాయదారిని గా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కావాలో నాకు తెలుసు అన్నారు. గతంలో నాయకుల లాగా హామీలిచ్చి మర్చిపోవే వ్యక్తిని కాదన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్లుగా బరిలో ఉన్న ప్రతి ఒక్కరికినీ అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ... గ్రామం అభివృద్ధి చెందాలంటే కునుకుంట్ల అంజయ్య గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆయనను అధిక మెజార్టీతో గెలిపించుకుంటే గ్రామ అభివృద్ధి ఆగదు అన్నారు. అంజయ్య గ్రామంలో అందరితో నవ్వుతూ పలకరిస్తూ ఎలాంటి సమస్య ఉన్న మొదటగా వచ్చి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేసే అటువంటి వ్యక్తి అంజయ్య అని కొనియాడారు. గ్రామంలో ఎలాంటి ఘర్షణలకు



చోటు ఇవ్వకుండా పార్టీలకతీతంగా పనిచేయగల మనస్తత్వం, వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది అంజయ్యనే అన్నారు. కావున ప్రతి ఒక్కరు గమనించి ఉంగరం గుర్తు పై ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు...

# ఘనంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 :

తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఏఐసీసీ అగ్రనేత, యూపీఏ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశయాలను నిజం చేసిన మహానీయ నేత సోనియా గాంధీ పాత్ర అపారమైందని" పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ఎన్నో సవాళ్లు ఎదురైనా, ప్రజల మనోభావాలను గౌరవించి ప్రత్యేక తెలంగాణను ప్రకటించిన గొప్ప నాయకత్వం సోనియా గాంధీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేస్తుందని, భవిష్యత్తులో కూడా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. పార్టీ బలం ప్రజల మధ్యకు తీసుకెళ్లి, తెలంగాణ



అభివృద్ధికి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోనియా గాంధీ కి ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరెన్నో సారథ్య అడుగులు ముందుకు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే పోస్టు పెడితే కఠిన చర్యలు ఎస్సై దీకొండ రమేష్

ఓదెల/ డిసెంబర్ 09

(తెలంగాణ పత్రిక) స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకో పడతాయని ఎస్ఐ దీకొండ రమేష్ హెచ్చరించారు ఈ సందర్భంగా పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 నేపథ్యంలో.... రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీలు, ఆరు ఆమ్లెట్ విలేజ్ పరిధిలోని ప్రజలు, రాజకీయ పార్టీల నేతలు, కార్యకర్తలు, యువత ఈ విషయాన్ని గమనించాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులు ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని అన్నారు .పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో. అన్ని గ్రామాల వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఎక్స్ లలో అభ్యంతరకరమైన పోస్టులు పెట్టవద్దని సూచించారు. రాజకీయపరమైన వ్యాఖ్యలు చేసిన కించపరిచేలా మాట్లాడిన రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని ఉల్లంఘించిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని అన్నారు. మండలంలోని అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి పోలీసు ల కి సహకరించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్సై దీకొండ రమేష్ ప్రజలను కోరారు



# ఏకగ్రీవంతో ముదిరాజుల ప్రభంజనం

**-ఆదర్శప్రాయంగా పిట్టల ఎల్లయ్య పల్లె గ్రామం**

ఓదెల/ డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా లోనే చరిత్రను తిరగరాసిన గ్రామం పిట్టల ఎల్లయ్యపల్లె ఆ గ్రామంలో స్థానిక ఎన్నికల సందర్భంగా 8 వార్డులు సర్పంచ్ పదవులకు ఏకగ్రీవ తీర్మానాలతో ఎన్నుకోవడం సెన్సేషనల్ గా మారింది. ఇలాంటి గ్రామం మొత్తం పాలక మండలి నీ . చేయడం ఇదే మొదటి సారి ఇంత గొప్ప నిర్ణయం తీసుకున్న. గ్రామ ప్రజలు స్థానిక నాయకులకు ఎంతో ఆనందాన్ని ఉత్సాహాన్ని కల్పించేది ఇదే ఉత్సవం మిగతా గ్రామాలు చూపించాలని మన ఊరు కోరుతున్నారు ఏకగ్రీవం అయినా అభ్యర్థుల పేర్లు సర్పంచ్ గా. ముదిరాజ్ ముద్దుబిడ్డ పిట్టల రవికుమార్ ముదిరాజ్ 5వ వార్డ్ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన పిండం శ్రీకాంత్ ముదిరాజును ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు 1 వార్డు తూడి అహల్య ముదిరాజ్ 2వ వార్డు బండి రాజు కుమార్. ముదిరాజ్ 3 వ కనుకుంట్ల శ్రీనివాస్. ముదిరాజ్ 4 వ పిట్టల నవీన్ ముదిరాజ్ 5 పెండెం శ్రీకాంత్ ఉపసర్పంచ్ 6వ రాయి ళ్ల సుస్మిత ముదిరాజ్ 7వ పిట్టల శారద 8.వ కందుల వనిత పటేల్ సామాజిక వర్గం ఏకగ్రీవంగా




ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ పిట్టల రవికుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నన్ను ఆదరించి మా పాలకవర్గాన్ని. ఏకగ్రీవం చేసినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు మా ఎన్నిక సహకరించిన గ్రామ పుర ప్రముఖులకు మహిళలకు సోదరిమణులకు నాయకులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు గ్రామ అభివృద్ధి కోసం



ప్రత్యేక చర్యలు తీసుకొని గ్రామాన్ని ఓదెల మండలంలోని ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు అదేవిధంగా నా ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు

**ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ**

తప్పకుండా గ్రామాన్ని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్ది జిల్లాలోనే ఒక నెంబర్ వన్ గ్రామంగా అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూర ప్రముఖులు పలువురు పాల్గొన్నారు

# అనీమియా వ్యాధితో బాధపడుతున్న మహిళ కు సకాలంలో ఏ పాజిటివ్ రక్తం అందజేత

**-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

కామారెడ్డి ,డిసెంబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనీమియా వ్యాధితో బాధపడుతున్న సునీత (28) కు అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో రెడ్ రాజంపేట్ మండల రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ ప్రసాద్ సహకారంతో రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు.ప్రస్తుతం రక్తనిధి కేంద్రాలలో రక్తనిల్వలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి యువత ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.రక్తదాత ప్రసాద్ కు అభినందనలు తెలిపారు.

# కలెక్టరేట్లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ



కామారెడ్డి , డిసెంబర్9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాకలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు ఆవిష్కరించారు. 12 అడుగుల ఎత్తులో విగ్రహం, బేస్‌మెంట్ 4 అడుగులు, విగ్రహం కింద ఉండే 2 అడుగుల పీఠం తో కలిపి మొత్తం 18 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ కలెక్టరేట్ లో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ



విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 09, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ కలెక్టరేట్ లో మంగళవారం తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రోడ్లు %-% భవనాల శాఖ కార్యనిర్వాహక అభియంత (ఎస్.ఈ) కె.సర్దార్ సింగ్ ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన నమూనాను అనుసరిస్తూ జిల్లాలలో కూడా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఆకట్టుకునే రీతిలో, స్ఫూర్తిదాయకంగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు..

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మంగళవారం

ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా గద్వాల కలెక్టర్ కార్యాలయంలోని ఆవరణలో 10 అడుగుల ఎత్తు కలిగిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. రాష్ట్ర సచివాలయంలో గతేడాది ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహం నమూనాలో ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది జయ జయహే తెలంగాణ గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, పరిపాలన అధికారి భూపాల్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి వేమూరి సత్యనారాయణ



మునగాల : డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

మునగాల మండలం నరసింహపురం గ్రామపంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా వేమూరి సత్యనారాయణ ప్రతి ఇంటి గడప గడప ప్రచారంలో ముందుకు సాగుతూ గ్రామ ప్రజలారా మీ అమూల్యమైన ఓటును పుట్ బాల్ గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. గత 15 సంవత్సరాలుగా వేమూరి సత్యనారాయణ యుక్త వయస్సు నుండి ఇప్పటివరకు గ్రామ అభివృద్ధికై సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామంలో ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ ప్రతి ఒక్కరికి అభయమిస్తూ వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను దగ్గరుండి పరిష్కరించిన మహోన్నతమైన వ్యక్తి గా గ్రామంలో వీధిలైట్లు దగ్గర నుంచి ప్రజలకు కావలసిన ఆర్థిక వనరుల విషయంలో కూడా గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ నిత్యం మందుబాటులో ఉండి గ్రామంలో ప్రతి ఒక్క హృదయాల్లో మౌనతమైన స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి ఈ వేమూరి సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో రేవూరి బాబు, సంద్ర లింగయ్య, వీరబోయిన లక్ష్మీ వెంకటేశ్వర్లు, వీరబోయిన వీరస్వామి, భారీ లక్ష్మయ్య, చెరువుపల్లి లింగయ్య, అల్లి చిన్న వెంకయ్య, వీరబోయిన శ్రీను, అయినాల వాసు, చెరువుపల్లి నాగేశ్వరరావు, కేశ బోయిన నాగరాజు, కేస బోయిన యాదగిరి, కిన్నెర శ్రీను, హరీష్, మహేష్, మిర్యాల వెంకట్, మరియు గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ం

## అయ్యప్ప మాలధారణ ఆధ్యాత్మిక సాధన

-బిఆర్ఎస్ ఎల్ పి విప్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9:

జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్‌లో అంగడిపేట వీఎస్ఆర్ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ "మనలోని దుర్గుణాలను జయించి సద్గుణాల వైపు నడిపించే పావన సాధనమే అయ్యప్ప మాలధారణ అని, అయ్యప్ప దయతో ప్రజలంతా ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందంతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, వెంకటేష్ నాయి, భజన వేణుగౌడ్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ శ్రీకాంత్ నంబూద్రి గురుస్వామి కర కమలములచే శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 09 తెలంగాణ పత్రిక.



శ్రీశ్రీశ్రీ శ్రీకాంత్ నంబూద్రి గురుస్వామి కర కమలములచే శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ జరిగింది. సన్నిధానం గురు స్వామి శ్రీశ్రీ డాక్టర్ సాయికిరణ్ గురు స్వామి ఆధ్వర్యంలో అన్నదాన ప్రభు అన్నెపు ప్రభు ముదిరాజ్ అధ్యక్షతన సన్నిధానం స్వాముల ఆహ్వానంలో అంగరంగ వైభవంగా మహా పడిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు,రాష్ట్ర సమితి సభ్యులు రామస్వామి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నరసింహ, సత్తిరెడ్డి, శేర్లింగంపల్లి మండల కార్యదర్శి చందు యాదవ్, మున్సిపల్ సంగం జిల్లా అధ్యక్షులు సక్రు నాయక్, ప్రవీణ్ గౌడ్ పాల్గొని అధ్యక్షులు అన్ని ప్రభువు ముదిరాజుని ఈ సందర్భంగా అభినందించారు. అయ్యప్ప ఆశీస్సులు తీసుకున్నారు. అలాగే అన్నదానం నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్ని ప్రభువు ముదిరాజుని ఈ సందర్భంగా అభినందించారు.

# గణేష్ మండపాల కూల్చివేతపై స్పందించిన ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9:





రంగారెడ్డి నగర్ డివిజన్, ఐడిపిఎల్ గూడెం ప్రాంతంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని గత శనివారం తెలంగాణ హౌసింగ్ బోర్డ్ అధికారులు కూల్చివేయడంపై స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. మండప నిర్వాహకులు, బస్తీవాసులు ఈ విషయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ దృష్టికి తీసుకురాగానే, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సోమవారం దేవాలయాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, గణేష్ మండప కూల్చివేతపై హౌసింగ్ బోర్డు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, సతీష్ గట్టోజీ, కార్తీక్ గౌడ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, కాలనీ అధ్యక్షుడు ఎస్. శ్రీనివాసులు, అశోక్, ప్రభు, శ్రీకృష్ణ, జి. యాదగిరి, సాయి, నాగరాజు, ప్రవీణ్, టీ. రాజు తదితరులు పాల్గొన్నారు.

# చౌదరిగుడలో కొమ్ము మనీష గోపాల్ కు ఓటు వేసి ఆశీర్వదించండి

– మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి.

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 09 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామంలో మంగళవారం నాడు మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి పర్యటించారు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొమ్ము మనిషా గోపాల్ కు మద్దతుగా గ్రామంలో ప్రచారాన్ని నిర్వహించారు. కొమ్ము మనిషా గోపాల్ ని గ్రామ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. గ్రామంలో అభివృద్ధి జరగాలంటే విద్యావంతురాలైన కొమ్ము మనిషా గోపాల్ ను గెలిపించుకొని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ము మనిషా గోపాల్ మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని, శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, కొమ్ము జంగారావు అనంతుల రమేష్, టిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ గ్రామ అభివృద్దే నా ఏకైక లక్ష్యం

-ప్రజా సేవే నా ధ్యేయం.
-ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం చేస్తాను.
-లేడి పర్సు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని ప్రజలకు విజ్ఞప్తి.
-కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుంక నరేందర్.

(తిమ్మాపూర్ మండలం తెలంగాణ పత్రిక ప్రతినిధి)డిసెంబర్-9






తిమ్మాపూర్ మండలం ఇందిరా నగర్ గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిగా సుంక నరేందర్ గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు.గ్రామ ప్రచారంలో భాగంగా సుంక నరేందర్ మాట్లాడుతూ ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించండి.గ్రామ అభివృద్ధికి తోడ్పడుతా,గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతాను అని తెలిపారు.

గ్రామ సర్పంచ్ గా నా హామీలు:

-సంఘంపల్లి లోని బీసీ సంఘానికి సంఘ భవన నిర్మాణం.
-సంఘం పల్లి పెద్దమ్మ గుడికి కరెంటు సాంక్షన్ చేపిస్తా.
-బండమీది పల్లిలో వినాయక మండపం నిర్మాణం.
-ఎస్సీ కాలనీలో గంగిపెల్లి శంకర్ ఇంటి ముందు ఎస్సీ కమ్యూనిటీ భవనం అసంపూర్తిగా ఉన్నదానిని పూర్తి చేపిస్తాను.
-ఎస్సీ కాలనీలో గట్టు శ్రీనివాస్ ఇంటిముందు ఎస్సీ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్ లో ఫంక్షన్ హాల్ కు, వంట కొరకు షెడ్డు నిర్మాణం.
-ఇందిరా నగర్ బీసీ సంఘానికి సంఘ భవనం నిర్మిస్తాను.
-గ్రామంలో డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరచడం,డ్రైనేజి లేని వాడలో డ్రైనేజిలు నిర్మిస్తాను.
-నల్లా కలెక్షన్లు పునరద్ధించడం మరియు నల్లా కనెక్షన్లు లేని వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించడం.
-గ్రామంలో అసంపూర్తిగా ఉన్న పనులను మెరుగు పరుస్తాను.
-గ్రామంలోని సర్కిళ్ళ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేపిస్తాను.
-ఇందిరా నగర్ మరియు సంఘం పల్లిలో హనుమాన్ గుడికి అభివృద్ధి పనులు చేపిస్తాను.
-ఇందిరానగర్ నడి ఒడ్డున బొడ్రాయి నిర్మించడం.అందరిసహకారంతోఏర్పాటు చేపిస్తాను.
-ఇందిరా నగర్ గ్రామంలో ఆడపిల్ల పుడితే 5000 రూపాయలు బాండ్ ఇవ్వడం.
-ఇందిరానగర్ లోని శితిలావస్తలో ఉన్న ఇండ్లకు,ఇండ్లు ఇప్పిస్తాను.

సుంక నరేందర్ అను నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే నేను ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తానని తెలిపారు.గ్రామ ప్రజల ఆశీష్శులతో ఇందిరానగర్ గడ్డ మీద విజయ పథాకం ఎగురవేస్తానని,ఇందిరా నగర్ గ్రామ ప్రజలు నన్ను గ్రామ సర్పంచ్ గా ఆశీర్వదించి,సుంక నరేందర్ అను నాకు లేడి పర్సు గుర్తు పై గ్రామ ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## బుర్కుంట స్వాతి సతీష్ ని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం.

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 09 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బూర్కుంట స్వాతి సతీష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం నాడు నర్కుడ గ్రామంలో సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నర్కూడ గ్రామం తో ఉన్న తమ అనుబంధాన్ని తెలిపారు.గతంలో నరుకుడ గ్రామాన్ని బుర్కుకుంట సతీష్ సర్పంచ్ గా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశామని ఇప్పుడు కూడా అధికారం ఇస్తే నర్కుడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా స్వాతి సతీష్ తీర్చిదిద్దుతారని ప్రతి ఒక్కరు ఫుట్ బాల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరితమైన హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు. నర్కుడ గ్రామ ప్రజలందరూ ఆలోచన చేసి బుర్కుంట స్వాతి సతీష్ ఫుట్ బాల్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి మోహన్రావు కొమ్ము గోపాల్, పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పానుగంటి గిరి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

-బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



దేవరుప్పుల, డిసెంబర్ 9 (తెలంగాణ పత్రిక):

బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పానుగంటి గిరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ కోరారు. మంగళవారం మండలంలోని పెద్దమడుర్ గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి పానుగంటి గిరి గెలుపుకై ఇంటింటా ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ 6 గ్యారంటీలు ఇచ్చి మాట తప్పిన కాంగ్రెస్ ను ఈ ఎన్నికల్లో నిలదీయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ఓడించి సీఎం రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధిని కాంక్షించి గిరిని అఖండ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడప ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు

**కోదాడ :డిసెంబర్ 09 ( తెలంగాణ పత్రిక)**

కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్, తో పాటు 12 వార్డు మెంబర్లల గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యుద్ధములో సైనికుల పని చేయాలని కాంగ్రెస్ అభ్యర్థి పెడమర్తి జానమ్మ బుచ్చాలు అన్నారు, మంగళవారం గ్రామంలో పెద్ద ఎత్తున ప్రతి ఇంట గడప గడపన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేస్తుందని గణపవరం గ్రామంలో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్థానని అలాగే గ్రామములో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా అమూల్యమైన ఓటు ను ఉంగరం



గుర్తుపై ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థి అయిన నాకు 12 మంది వార్డు మెంబర్లకు ఓటు వేసి అత్యధిక మెజార్టీలో గెలిపిస్తే ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కానుకగా ఇద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జాబిశెట్టి నాగ ప్రసాద్, దేవాలయ మాజీ చైర్మన్ ఇర్ల నారపరెడ్డి, దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సయ్యద్ మౌలానా, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

-రామచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గ్రంథాలయం ప్రారంభం

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 9 తెలంగాణ పత్రిక**





గ్రంథాలయాలు నిజమైన విజ్ఞాన భాండాగారాలు అని,వాటినిసద్వినియోగంచేసుకొని విజ్ఞానవంతులుగా ఎదగాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మించిన నూతన గ్రంథాలయాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి మంగళవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనపు అలవాటు పెంపొందించు కోవాలన్నారు.భవిష్యత్తులోఉన్నతశిఖరాలుఅధిరోహిం చాలంటే పుస్తకాలు మార్గదర్శకాలు అవుతాయని, వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడి సృష్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పరమేష్ యాదవ్, ఐలేష్, కుమార్ గౌడ్, ప్రమోద్ గౌడ్, ఎంఈఓ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కోదాడ : డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)**

సోనియాగాంధీ చొరవ తోటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు.తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ధీరవనిత సోనియా గాంధీ అని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకుని సోనియా గాంధీకి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజకీయాలలో సోనియాగాంధీ కీలక పాత్ర పోషించారని ఎన్నో సవాళ్లను ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. దేశ ప్రధానిగా రెండుసార్లు అవకాశం వచ్చినప్పటికీ పదవిని త్యాగం చేసిన మహనీయురాలని అన్నారు. సోనియాగాంధీ చొరవతోటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయిందని గుర్తు చేశారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, బషీర్, మునావర్,



కందుల కోటేశ్వరరావు, చింతలపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి, షఫీ, కట్టే బోయిన శ్రీను,సూర్యనారాయణ,అజీమ్, రమేష్, రవి నాయక్ మదర్, దేవమణి బాజన్ శమీ గంధం పాండు సత్యనారాయణ సైదిబాబు, జనార్ధన్ పుల్లయ్య శైలజ బాబా దాసు ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# సాయంత్రం తర్వాత ప్రచారం చేస్తే చర్యలు

-రూ. 4. 94 లక్షల మద్యం సీజ్

-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి, డిసెంబర్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలో మొదటి విడత ఎన్నికలకు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగుస్తుందన్నారు. సాయంత్రం 5 తర్వాత ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. జిల్లాలో 2 అంతర్ జిల్లా చెక్ పోస్టులు, 2 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేటి సాయంత్రం నుంచి ఎన్నికలు జరిగే 10 మండలాల్లో మద్యం విక్రయాలు చేపట్టవద్దన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 50 లిక్కర్ కేసులు నమోదు చేశామని, 4.94 లక్షల విలువ చేసే 536 లీటర్ల మద్యం సీజ్ చేశామన్నారు. 195 మందిని బైండోవర్ చేశామని, ఆరు ఎంసిసి వాయిలేషన్ కేసులు నమోదు చేశామన్నారు. గ్రామాల్లో ప్రలోభాలు చేయకుండా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో మొదటి విడత ఎన్నికల్లో 14 క్రిటికల్, 14 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలకు గుర్తించామని, క్రిటికల్




పోలింగ్ కేంద్రాల్లో మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని, సెన్సిటివ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. సిగ్నల్స్ లేని ప్రాంతాలలో వైర్ లెస్ కమ్యూనికేషన్ ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత కౌంటింగ్ ఉంటుందని ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని చెప్పారు. అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని కోరారు.

# అమ్దాపూర్ సర్పంచ్ అభ్యర్థి గా పోరెడ్డి గంగాధర్ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రచారం

**తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 9. బోధన్ మండలం :**

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని అమ్దపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పోటీగా పోరెడ్డి గంగాధర్ కత్తెర గుర్తు పై గ్రామ ప్రజల్లో జోరుగా ప్రచారిస్తూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గెలుపు కోసం గ్రామ ఓటర్ల మద్దతు కోరుతూ గ్రామ ప్రాంతంలో ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ 2004 సం" నుండీ 2009 సం " వరకూ అమ్దాపూర్ గ్రామ సొసైటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని రైతుల అభివృధి కి సొసైటీలు అందిస్తున్న సేవలను వినియేగించు కొన్ని విధంగా కృషి చేశానని అన్నారు . గ్రామ ప్రజల సమస్యలను అయినటువంటి గ్రామంలో మంచినీటి కొరత, కొత్త రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు , డ్రైనేజిలా వ్యవస్థ , పరిశుభ్రత, వంటి అవసరాలను సర్పంచ్ ఎన్నికైన అనంతరం సత్వరమే పరిష్కరించి గ్రామ సమగ్ర అభివృద్ధి దోహదం చేసలా ప్రణాళికను రూపొందిస్తానని పేర్కొన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా ఎంతో కాలంగా శిథిలావస్థలో ఉన్న మాణిక్ ప్రభు ఆలయాన్ని పునః నిర్మాణం చేపట్టి గ్రామస్తుల సహాయ సహకారంతో ముందుకు వెళ్తామని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం కల్పించిన నూతన రేషన్ కార్డులు దరఖాస్తులో సుమారు 240 గ్రామ ప్రజలకు కల్పించామని అదేవిధంగా ప్రభుత్వ అమలు చేసిన ఇందిరమ్మ గృహాలో 36 మంజూరు చేసి నిర్మించిన ఘనత మాధిని తెలిపారు. సీనియర్.నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో గత 20 సంవత్సరల రాజకీయ ప్రస్థానంలో కొనసాగు తున్నానుని తెలియజేస్తూ గ్రామంలో వున్న ఓటర్ల ఉద్దేశిస్తూ తమ అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి పారదర్శకంగా పరిపాలన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను గ్రామ



అభివృద్ధికి దోహదపడేలా సక్రమంగా వినియో గించడానికి కృషి చేస్తానని, గ్రామ ప్రజల ఆశలను వమ్ము చేయకుండా గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామన్నారు. గ్రామంలోని అభివృద్ధి విషయంలో ముందడుగా నడిపిస్తానని పార్టీ బలపరిచిన పోరెడ్డి గంగాధర్ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు తమ ఓటు వేసి గ్రామ ప్రజలు గెలిపించాలని కోరినారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

-నాగులపల్లి గ్రామంలో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో సందడి

-గ్రామంలో నీటి సరఫరా కు శాశ్వత పరిష్కారం

-సర్పంచ్ గా గెలిపించి ఆశీర్వదించండి

-కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గౌండ్ల విజయ లక్ష్మి శివానంద్ గౌడ్



**సదాశివపేట, డిసెంబర్ 9, (తెలంగాణ పత్రిక)**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోగల నాగులపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి శివానంద గౌడ్ కత్తెర గుర్తుకు ఓటు వేయాల్సిందిగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు గాని సంక్షేమ పథకాలు గాని ప్రజలకు తెలియజేసి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలకు వేడుకున్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్త నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామంలో అభివృద్ధి చెందుతాయని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థిని వారి మెజార్టీతో గెలుపొందించాల్సిందిగా ప్రజలకు తెలిపారు. ఈ ప్రచార ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎంపీటీసీ రాజు, పద్మారావు, నాగిశెట్టి ,ప్రతాప్ గౌడ్, అంజన్న, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా నాయకత్వానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు మద్దతు

-కోనాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల విజయలక్ష్మి



**సదాశివపేట,డిసెంబర్ 9, (తెలంగాణ పత్రిక)**

సదాశివపేట మండల పరధిలో గల కోనాపూర్ గ్రామంలో ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ల విజయలక్ష్మి సోమవారం గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, మహిళా సంఘాలు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయలక్ష్మి అండగా నిలిచారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, శుభ్రమైన తాగునీరు, రోడ్ల మెరుగుదల, పంచాయతీ సేవల పారదర్శకత వంటి అంశాలను ప్రధాన లక్ష్యాలుగా తీసుకొని సేవ చేయాలని ఆమె సంకల్పాన్ని వెల్లడించారు.ప్రచారం ప్రారంభించిన మొదటి రోజు నుంచి ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు విన్న విజయలక్ష్మి, గడపగడపకి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతాడని, ఎలాంటి పక్షపాతం లేకుండా అన్ని వర్గాలకు సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. మహిళల సాధికారత, సంక్షేమ పథకాల అమలు అయ్యేలా చూసుకుంటానని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని మరింత వేగవంతం చేయగల సామర్థ్యం విజయలక్ష్మి ఉంది. అందుకే పార్టీయే కాకుండా గ్రామ ప్రజలంతా కూడా ఆమెకు బలంగా మద్దతు ఇస్తున్నార. అని తెలిపారు.ఈ ప్రచారంలో బిఆర్ఎస్ కార్యకర్తలు,వార్డు మెంబర్లు మద్దతు దారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నంది కంది గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సదాశివపేట డిసెంబర్ 9 (తెలంగాణ పత్రిక)**

సదాశివపేట మండలం నందికంది గ్రామంలో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుందెన కమలమ్మ కు మద్దతుగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గ్రామంలో నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొని ప్రజలను ప్రత్యక్షంగా పలకరించి పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, మామిళ్ళ రాజేందర్, చింత సాయినాథ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ కుందేన రాజు, మాజీ ఎంపీటీసీలు పేట జయశ్రీ శ్రీనివాస్,సునీత సుధాకర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు,గ్రామ మాజీ ఉప సర్పంచులు సునీల్, రాజేందర్,గ్రామ నాయకులు వర్కల రాజు, కార్యకర్తలు, పాల్గొన్నారు

# మోటర్లు కాలిపోతే ఉచితంగా రిపేర్ చేయిస్తానని హామీ సర్పంచ్ అభ్యర్థి



భిక్కనూరు, డిసెంబర్ 09 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా శ్రీమతి మాలె పావని నర్సింలు వినూత్నంగా ప్రచారం నిర్వహిస్తున్నారు, వారి గుర్తు బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ గ్రామస్తులకు ముఖ్యంగా, రైతుల కష్టాలు తెలిసిన నాకు వారి బావి దగ్గర మోటర్లు కాలిపోతే రైతుల నుండి కొన్ని ?1500 రూ, లు చెల్లించితే మిగతా ఖర్చు అయ్యే రూపాయలు నేనే పూర్తిగా భరించి రిపేరు చేయిస్తానని గ్రామంలోని రైతుల వద్ద వేడుకున్నాడు,అంతేకాకుండా ముఖ్యంగా గ్రామస్తులకు ?100రూ,లు బాండు పైన గ్రామానికి కావలసిన అభివృద్ధి గురించి వివరంగా గ్రామస్తులకు రాతపూర్వకంగా తన హామీలను ఆ బాండ్ పైన వ్రాయించిన హామీలు కచ్చితంగా నన్ను సర్పంచ్ అభ్యర్థిగా గ్రామస్తులు గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు, ఒకవేళ నేను మీకు ఇచ్చిన హామీ ప్రకారం గెలిచిన తర్వాత చేయకపోతే గ్రామంలో అందరి సమక్షంలో నా సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తానని తెలిపారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-పోలింగ్ సరళిని పరిశీలన**

**-తూప్రాన్ ఆర్ డి వో జయచంద్ర రెడ్డి**



వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,09 (తెలంగాణ పత్రిక):

పంచాయితీ ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్పంచ్ వార్డ్ మెంబర్ల అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి మాట్లాడారు. రాజ్యాంగబద్ధంగా తమ ఓటు హక్కును ప్రతి పౌరుడు ఎన్నికల్లో నిలబడిన వ్యక్తులకు ఓటేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధి చేసే వ్యక్తులకు ఓటు వేసి ఎన్నుకోవాలని సూచించారు. సర్పంచి వార్డు మెంబర్లు ఓటర్లను మద్యం డబ్బు పంపిణీ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవడానికి ప్రతి ఒక్కరు సమిష్టింగా కృషి చేసుకుందామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ప్రలోభాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. నామినేషన్ల గడువు ముగియడంతో సర్పంచి వార్డ్ మెంబర్ల అభ్యర్థుల గుర్తులను కేటాయింపు బ్యాలెట్ పేపర్లపై ముద్రణ నిబ్బదల ప్రకారం జరిగే లాగా చూడాలని అన్నారు. సింగిల్ నామినేషన్ వచ్చిన గ్రామాలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలని సర్పంచ్ పదవులు వేలం ప్రక్రియ ఎక్కడ జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈయన వెంట తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో ఉమాదేవి మరికొంతమంది ఉన్నారు.

# శంషాబాద్ పరిధిలో వ్యక్తి అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 09 తెలంగాణ పత్రిక.



శంషాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం అమిదుల్లా నగర్ గ్రామానికి చెందిన అన్నారం యాదయ్య అనారోగ్య కారణం చేత గత శనివారం నాడు శంషాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో వెతికినా బంధువులను ఆశ్రయించినా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. తప్పిపోయిన వ్యక్తి తెల్లని చొక్కా గోధుమ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని అతడు తెలుగు భాష మాట్లాడుతాడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి,అభివృద్ధికి నాంది పలకండి

- దప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు..
- సంక్షేమం,అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం..
- ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి హుజూరాబాద్ నియోజకవర్గానికి తట్టెడు మట్టైనా తీసిందా?
- పనిచేసే వారికి పట్టం కట్టండి,అభివృద్ధికి దోహదపడండి.
- సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్..





హుజూరాబాద్ డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

పనిచేసే వారికి పట్టం కట్టడం ద్వారా గ్రామాల్లో అభివృద్ధితో పాటు సంక్షేమం మరింత లబ్ధి చేకూరుతుందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.భీంపల్లి,శనిగరం,మాదన్నపేట,లక్ష్మీపూర్,నేరేళ్ల,గూనిపర్తి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ప్రచార సమయంలో గ్రామాల్లో ప్రజలు డప్పు చప్పుళ్ళతో,మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికలు రాగానే ఆగం,ఆగం కావొద్దని పని చేసే వారు ఎవరు,పనులు కోసం కష్టపడే వారు ఎవరు ఆలోచించాలని,గతంలో ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు ఓడినా,గెలిచినా ప్రజా సమస్యల కోసం,గ్రామాల అభివృద్ధి కోసం కష్టపడుతున్నామని,రాబోయే 3 ఏళ్లలో ప్రభుత్వం అధికారంలో ఉంటుందని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత ఉత్సాహంతో రెట్టింపు పనిచేస్తామని అన్నారు.గడిచిన రెండేళ్లలో చస్తా అని,సెంటిమెంట్ డైలాగులు కొట్టి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డి తట్టెడు మట్టైనా హుజూరాబాద్ లో తీసిండా అని ప్రశ్నించారు?.ఎమ్మెల్యేనే ఏం చేయడం లేదు అతను బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ఉపయోగం ఉంటుందా అని అడిగారు.మరోవైపు ఈ ప్రాంతంలో ఒక్కసారి ఓడిపోగానే పక్క ప్రాంతానికి వెళ్ళిన నాయకులు రెండేళ్లలో ఏం అభివృద్ధికి సహకరించారో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు,9 రోజుల్లో 9వేల కోట్ల రైతు భరోసా నిధులు,రుణమాఫీ,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపులాంటి పథకాలు జనాలకు అందజేశామని,ప్రజలకు ఏవీ అందుతున్నాయో అవే చెప్పామని అన్నారు.కమలాపూర్ మండలంలోని ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల,గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**-తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ..**

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయుం –ఆరోగ్యాలతో, సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి అధిక మెజార్టీ తో పట్టం కడదాం

**-అజయ్ రెడ్డియార**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ తెలంగాణ పత్రిక



భూపాలపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న 3 విడతల స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ది పనులను గురించి వివరించడం జరిగింది. అధికారం వచ్చిన రెండు సంవత్సరాలలో ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఆరోగ్య శ్రీ, ఉచిత కరెంటు, 500కె గ్యాస్, రుణమాఫీ, 500 బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, బీసీ రిజర్వేషన్స్, ఎస్సీ వర్గీకరణ, మహిళ సంఘాలకు పెట్రోల్ బంకులు మరియు ఆర్టీసీ బస్సులు, ఇందిరా మహిళా కాంటీన్ లు, సోలార్ విద్యుత్ యూనిట్లు, , హైడ్రా , చెరువులు సుందరికరణ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, 30సూపర్ స్పెషలిటీ హాస్పిటల్స్,65 ఏ టి సి, 2 లక్షల కోట్లు విదేశీ పెట్టుబడులు ఉద్యోగ ఉపాధి కల్పన, ఫ్యూచర్ సిటీ, సాగు నీరు, త్రాగు నీరు, మెట్రో పేస్2, త్రిబుల్ ఆర్, ప్లైఓవర్లు అమలులోకి తీసుకురావడం జరిగింది. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ ద్వారా పలు పెట్టుబడిదారులను ఆకర్షింపచేసి రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం జరిగింది. తద్వారా యువతకు ప్రైవేటు కంపెనీల్లో లక్షల్లో ఉపాధి అవకాశాలు వస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుంచి 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను నింపడం జరిగింది. త్వరలోనే మరో 40 వేల ఉద్యోగాలు ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రం లో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో మరి కొందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.... ఇది కదా ప్రజ పాలన సంక్షేమం అంటే. ఇవన్నీ ప్రజలు గమనించి అధికార పార్టీ తరుపున పోటీ చేస్తున్న సర్పంచ్ వార్డు మెంబర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన బీఎస్ రెడ్డి

చండూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 9



చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పీఏసీఎస్ మాజీ ఛైర్మన్, టీఎన్ఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు,టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రస్తుత బీఆర్ఎస్ మునుగోడు నియోజకవర్గ ముఖ్యనేత బొబ్బల శ్రీనివాస్ రెడ్డి,సోమవారం రాత్రి గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లోకి చేరారు. ఎమ్మెల్యే స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఎస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు నచ్చాయని, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న పనులు స్ఫూర్తినిచ్చాయని అందుకే ఆయనతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామి అవ్వాలని కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే బాటలో పయనిస్తూ ప్రజలకు పార్టీకి సేవ చేస్తానని వెల్లడించారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకుందాం

# ఎమ్మెల్యే బిఎల్ఆర్

**-ఎన్నికల ప్రచారాలకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

మాడ్గులపల్లి /నల్గొండ//డిసెంబర్ 9:(తెలంగాణ పత్రిక):-



ఈరోజు సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గం లోని మాడ్గులపల్లి మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రచారంలో పాల్గొన్నరు. కాంగ్రెస్ పార్టీ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం దేశంలో ఎన్నడూ లేని విధంగా రెండు లక్షల రుణ మాఫీ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం అందుకే ప్రతీ పేదవాడికి సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించింది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం అందుకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సప్సిడీ, ఇందిరమ్మ చీరలు పంపిణీ, వడ్డీ లేని రుణాలు ఎలా అనేక సంక్షేమాలు తీసుకోచ్చింది అని అన్నారు. కావున ప్రతిఒక్కరం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకొని ప్రజా ప్రభుత్వానికి బహుమతిగా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# అగ్రి-క్లినిక్,అగ్రి-బిజినెస్ సెంటర్ పథకం పైన శిక్షణా నైపుణ్యం

హుజురాబాద్ డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం నందు అగ్రి-క్లినిక్, అగ్రి-బిజినెస్ సెంటర్ పథకం పైన శిక్షణా నైపుణ్య కార్యక్రమం ను నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ వ్యవసాయ గ్రాడ్యుయేట్లు, డిప్లొమా హోల్డర్లు మరియు వ్యవసాయ సంబంధిత కోర్సులు చేసిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని, అదేవిధంగా ప్రైవేట్ అగ్రి-క్లినిక్‌లు, అగ్రి-బిజినెస్ సెంటర్‌ల ద్వారా రైతులకు వ్యవసాయంలో మెరుగైన సలహాలు సేవలను అందించడం,తద్వారా వ్యవసాయ ఉత్పాదకత మరియు రైతుల ఆదాయాన్ని పెంచడమే కాకుండా వ్యవసాయంలో కొత్త సాంకేతిక పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఈ పథకం ఉపయోగపడుతుందని వివరించారు. అలాగే నాబార్డ్ డి.డి.యం జై ప్రకాష్ మాట్లాడుతూ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన నోడల్ శిక్షణ సంస్థల ద్వారా 45 రోజుల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇవ్వబడుతుందని, శిక్షణ పొందిన అభ్యర్థులు తమ వ్యాపార యూనిట్లను స్థాపించడానికి బ్యాంకుల ద్వారా రుణాలు పొందవచ్చనీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా సబ్సిడీ అందించబడుతుందని, ప్రాజెక్ట్ వ్యయంలో 44% సబ్సిడీ మహిళలకు, ఎస్సీ/ఎస్టి అభ్యర్థులకు, ఈశాన్య, కొండ ప్రాంతాల వారికి లభిస్తుంది. ఇతరులకు 36% సబ్సిడీ లభిస్తుంది. ఒక వ్యక్తి ప్రాజెక్ట్‌కు గరిష్టంగా ?20 లక్షలు, ఐదుగురు సభ్యుల గ్రూప్ ప్రాజెక్ట్‌కు ?100 లక్షల వరకు ప్రాజెక్ట్ వ్యయం ఉందని తెలిపారు. కేవికే ప్రధాన కార్యదర్శి విజయ్ గోపాల్ రెడ్డి మరియు ప్రధాన శాస్త్రవేత్త డా ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ యువత ఇటువంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని భవిష్యత్తు లో మంచి ఉపాధి అవకాశాలను పొందాలని తెలిపారు. కేవీకే వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా ఎల్ మహేష్ మాట్లాడుతూ కేవీకే నోడల్ శిక్షణా కేంద్రం గా 2017 నుండి ఇప్పటి వరకు 5 బ్యాచ్ లో 101 మందికి శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. చివరగా ఈ శిక్షణ తో ఉపాధి పొందిన వారు తమ యొక్క అనుభవాలను తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డ్ బ్యాంక్ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

-ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్

హుజురాబాద్ డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో పూజా%-%అర్చనలు జరిపిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అచంచల నిబద్ధతతో చేసిన కృషి అపారమని, ఆమె సంకల్పంతోనే కోట్లాది ప్రజల కల నిజమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం చేసిన సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరని, ఆమె ఆరోగ్యంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని మనమందరం కోరుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు బంధు, రైతు భరోసా, గ్యాస్ సబ్సిడీ, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీతో పాటు నిరుపేద కుటుంబాల గృహ స్వప్నాలను సాకారం చేస్తున్న 'ఇందిరమ్మ ఇండ్లు' పథకాలను గుర్తు పెట్టుకొని, ఈ ప్రజాహిత కార్యక్రమాలు మరింత బలపడేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచ్‌లుగా మరియు వార్డ్ సభ్యులుగా గెలిపించాలని కోరారు." ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ముగిసిన మొదటి విడత సర్పంచి ఎన్నికల ప్రచారం

కామారెడ్డి ,డిసెంబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీల ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం తో ముగిసింది ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్ వార్డ్ మెంబర్ల అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు పార్టీకి చెందిన అభ్యర్థులు బిజెపి పార్టీల అభ్యర్థుల సైతం సర్పంచి ఎన్నికల బరిలో నిలిచారు కొన్నిచోట్ల ఒక్కొక్క పార్టీ నుంచి ఇద్దరు ఇద్దరు అభ్యర్థులు రంగంలో ఉన్నారు. గ్రామాలలో కులాల వారిగా ఎవరి కులాలకు వారు ఒకరిని రంగంలో నిలిపి తమకుల నికి చెందిన వ్యక్తిని గెలిపించుకోవాలని అన్ని కులాల వర్గాల ప్రజలు ఒక తాటి పైకి వచ్చి అభ్యర్థి వెంట తిరుగుతూ ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుతూ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలో లోపలి శ్రీనివాస్ రావు సర్పంచ్ అభ్యర్థి బెలూన్ పై లేడీ పర్స్ తన ఫోటోను ముద్రించి రెండు బెలూన్లను ఆకాశంలో వదిలి వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ ప్రచారం వివిధ గ్రామాల ప్రజలను సైతం ఆకర్షించింది. మంగళవారం ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో అన్ని పార్టీల అభ్యర్థులు కులాల అభ్యర్థులు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ తమ అనుచర వర్గంతో భారీ ర్యాలీలు నిర్వహించి గ్రామాలలో విస్తృతంగా మైకులతో ప్రచారం నిర్వహించి తమ ప్రచారాన్ని పరిశాప్తం చేసుకున్నారు వార్డు మెంబర్ల అభ్యర్థులు సైతం మండల కేంద్రాలలో భారీ గానే ఎన్నికల ప్రచారం నిర్వహించారు

## మంగళపర్తి సర్పంచ్ గా సంధ్య రామకృష్ణారావు ఎకగ్రీవ ఎన్నిక

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,09 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి వెల్దుర్తి మండలం మంగళపర్తి గ్రామ సర్పంచ్ గా బాలయ్య గారి సంధ్య రామకృష్ణారావు ఏకగ్రీవ ఎన్నికయ్యారు జరగబోయే పంచాయితీ ఎన్నికల్లో మంగళపర్తి గ్రామ సర్పంచ్ స్థానం ఓసి మహిళకు కేటాయించగా పోటీలో గ్రామానికి చెందిన కోటగడ్డ లక్ష్మి మరో మహిళ అభ్యర్థి పోటీలో ఉండగా ఇద్దరు మహిళలు మంగళవారం పోటీ నుంచి విరమించుకోవడంతో సంధ్య ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారు గ్రామంలో 10 వార్డులు ఉండగా రెండు వార్డులు ఏకగ్రీవం కాగా 8 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి తన భర్త రామకృష్ణారావు కాజా మాజీ సర్పంచ్గా గ్రామానికి చేసిన సేవలకి తనకు గ్రామస్తులు అందరూ కలిసికట్టుగా ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నుకున్నారని ఆమె గ్రామ ప్రజలకు ధన్యవాదములు తెలిపారు



# నందిగామ-భానూర్ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారానికి ఉత్సాహ స్పందన





-సర్పంచ్ అభ్యర్థులైన విక్రమ్ గౌడ్, తోకల శాంతయ్యలకు ప్రజా మద్దతు కోరిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 9 తెలంగాణ పత్రిక

పంచాయతీ ఎన్నికల ప్రచారం రోజురోజుకూ వేడెక్కుతోంది. ఈ క్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నందిగామ, భానూర్ గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. నందిగామ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టిన కాట శ్రీనివాస్ గౌడ్, ప్రతి గడపను సందర్శించి ప్రజలతో చర్చించారు. గ్రామ అభివృద్ధికి నిబద్ధత కలిగిన నాయకుడు అవసరమని పేర్కొంటూ, ఉంగరం గుర్తుకు ఓటు వేసి విక్రమ్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. తదుపరి భానూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి తోకల శాంతయ్య ప్రచారంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్, శాంతయ్య నిజాయితీ, సేవాభావం, పారదర్శకతతో గ్రామాభివృద్ధిని ముందుకు తీసుకెళ్లగల నాయకుడని తెలిపారు. గ్రామ ప్రజలు మంచి నాయకుడిని ఎన్నుకోవాలని సూచిస్తూ, ఉంగరం గుర్తుపై ఓటు వేసి శాంతయ్యను విజయం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు గ్రామాల్లో కాంగ్రెస్ నేత ప్రచారానికి ప్రజలు మంచి స్పందన చూపారు.

# సుల్తాన్ పల్లి సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన యాటకారి వెంకటేష్ ను గెలిపించండి

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 09 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న యాటకారి వెంకటేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ యాటకారి సిద్ధేశ్వర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి యాటకారి వెంకటేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి సుల్తాన్ పల్లి గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని సూచించారు. గ్రామ ప్రజలందరూ లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా యాటకారి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సుల్తాన్పల్లి గ్రామంలో ప్రవేశపెట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పాడతానని అన్నారు. శంషాబాద్ మండలంలోనే సుల్తాన్పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తానని అన్నారు.

# మొదటి దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,డిసెంబర్ 9, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోగ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మొదటి దశలో ఎన్నికలు జరిగే మండలాల పోలింగ్ సిబ్బంది తుది ర్యాండమైజేషన్ ప్రక్రియను మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. 157 గ్రామ పంచాయతీలు , 1444 వార్డులలో ఎన్నికల గురించి అవసరమైన 1457 టీంలు ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న గ్రామ పంచాయతీలకు సంబంధించి ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, సిపిఓ డిపిఓ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పోనకల్ మేజర్ సర్పంచ్ పోరులో పెను సంచలనం!

-సులువ శైలజ జనార్దన్ 'బ్యాట్' ప్రచారానికి అపూర్వ ప్రజాదరణ





తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 9

జన్నారం (మంచిర్యాల జిల్లా): డిసెంబర్ 11న జరగబోయే పోనకల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో ఒక చారిత్రక ఘట్టంగా మారాయి. పేద, బడుగు, బలహీన వర్గాల నుంచి బలమైన అభ్యర్థిరాలిగా బరిలో నిలిచిన సులువ శైలజ జనార్దన్ (ఎన్నికల గుర్తు: బ్యాట్ - నెం.3) చేపట్టిన ప్రచారానికి లభించిన అపూర్వ జనసందోహం,ఈ పోరులో ఆమె తిరుగులేని శక్తిగా అవతరించిందనడానికి నిదర్శనం. ప్రచార ఘట్టం కాదు.. ప్రజావిశ్వాసం ఊరేగింపు!

తెలంగాణ పత్రిక


## నీటి నుండి బీబీ పేటలో అయ్యప్ప స్వామి

# బ్రహ్మోత్సవాలు

కామారెడ్డి ,డిసెంబర్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాబిబిపేట మండల కేంద్రం లోగల శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు రేపటినుండి శుక్రవారం వరకు అనగా 10 11, 12 తేదీలలో జరుగును, 10 వ తేదీ ఉదయం గణపతి హెూమం, కలిశాభిషేకం, అష్టాభిషేకం జరుగును, సాయంత్రం 6 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమం కేరళ గురుస్వామి తంత్రి శ్రీ ఉన్నికృష్ణ నంబూద్రి చేతుల మీదుగా జరుగును 11వ తేదీ ఉదయం గణపతి హెూమం, కలుసాభిషేకం మరియు అష్టాభిషేకం జరుగును, సాయంత్రం శ్రీ పరిహార పుత్ర ఊరేగింపు ఉంటుంది, 12 నఉదయం గణపతి హెూమం ,కల్భాభిషేకం అష్టాభిషేకం, పూర్ణహుతి తదుపరి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడును శ్రీ ఉన్నికృష్ణ నంబూద్రి చేతుల మీదుగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించబడును తదుపరి వచ్చిన భక్తులందరికీ అల్పాహారం కలదు

కావున భక్తులందరూ ఎక్కువ సంఖ్యలో హాజరు స్వామి వారిని దర్శించుకుని, వారి కృపకు పాత్రులు కాగలరని తదుపరి అన్న ప్రసాద్ కార్యక్రమం మరియు అల్పాహార కార్యక్రమంలో పాల్గొనాలని గురుస్వామి నంగునూరు చంద్రశేఖర్, అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షులు చందుపట్ల విట్టల్, కార్యదర్శి బశెట్టి నాగేశ్వర్ మరియు కోశాధికారి మల్లారెడ్డిపేట పరశురామ గౌడ్ సభ్యులు తెలిపారు

# విజయ్ సభ వద్ద కలకలం..

-మొదటిపేజీ **తరువాయి:** పుదుచ్చేరిలో నటుడు విజయ్ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) బహిరంగ సభ వద్ద కలకలం రేగింది. సభా ప్రాంగణంలోకి తుపాకీతో ప్రవేశించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అతడిని పార్టీ శివగంగై జిల్లా కార్యదర్శి ప్రభుకు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న డేవిడ్‌గా గుర్తించారు. ఈ ఘటనతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషాదం తర్వాత విజయ్ నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఇదే కావడంతో పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్స్‌పో గ్రౌండ్‌లో జరుగుతున్న ఈ సభకు పార్టీ అభ్యర్థన మేరకు కేవలం 5,000 మందిని మాత్రమే అనుమతించినట్లు సీనియర్ ఎస్పీ ఆర్. కలైవానన్ తెలిపారు. భద్రతా కారణాల దృష్ట్యా పొరుగున ఉన్న తమిళనాడు నుంచి ప్రజలు రావద్దని పోలీసులు ముందే సూచించారు. సభా ప్రాంగణంలోకి పిల్లలు, గర్భిణులు, వృద్ధులకు ప్రవేశం నిరాకరించారు. పార్టీ జారీ చేసిన ప్రత్యేక క్యూఆర్ కోడ్ పాస్ ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించారు. తాగునీరు, అంబులెన్సులు, ప్రథమ చికిత్స బృందాలను సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులను ఆదేశించారు. అంతకుముందు విజయ్ రోడ్ షోకు అనుమతి నిరాకరించిన పోలీసులు, కేవలం సభకు మాత్రమే కఠిన షరతులతో కూడిన అనుమతినిచ్చారు.

# సర్పంచ్ గా గెలిపించండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

కృషి చేస్తా-అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధికి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనా -నంది కంది గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముదిగొండ పద్మ



సదాశివపేట, డిసెంబర్ 9, (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల పరిధిలోగల నందికంది గ్రామంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి ముదిగొండ పద్మ మంగళవారం ర్యాలీతో ఇంటింటికి వెళ్లి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రచారం అనంతరం ముదిగొండ పద్మ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నేను ముందు అడుగు వేశానని ప్రతి ఒక్కరు తన వెంట ఉండి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. సర్పంచ్ గా గెలిస్తే గ్రామంలో యువతకు స్థానికంలో గల పరిశ్రమలలో ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని, ఎలాంటి పక్షపాతం అన్ని వర్గాల ప్రజలకు తమ నుంచి సేవా కార్యక్రమాలు గాని, గ్రామంలో డ్రైనేజీ, నీటి సమస్య కొరత లేకుండా వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ర్యాలీలో గ్రామ మద్దతుదారులు,యువత, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

-మొదటిపేజీ **తరువాయి:** మార్చి 14న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 23న ఇంగ్లీష్, 28న గణితం, ఏప్రిల్ 2న ఫిజిక్స్, ఏప్రిల్ 7న బయాలజీ, ఏప్రిల్ 13న సోషల్ స్టేడీస్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 15న ఒకేషనల్ కోర్సు పేపర్-1 భాషా పీరీక్ష, ఏప్రిల్ 16న ఒకేషనల్ కోర్సు పేపర్-2 భాషా పరీక్ష జరగనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ప్రతి పరీక్షకు మధ్య మూడు రోజుల గ్యాప్‌ను కల్పించారు. దీని ద్వారా విద్యార్థులు ఒక పరీక్ష నుంచి మరో పరీక్షకు సమగ్రంగా సిద్ధమయ్యే అవకాశం ఉంటుందని బోర్డు పేర్కొంది. గతంలో ఒకటి లేదా రెండు రోజుల గ్యాప్‌తో పరీక్షలు నిర్వహించడం వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఆ పరిస్థితిని దృష్టిలో ఉంచుకునే ఈసారి గ్యాప్‌ను పెంచామని అధికారులు వెల్లడించారు. మార్చి 14న మొదటి భాష పరీక్షతో ఎస్ఎస్‌సీ పరీక్షలు ప్రారంభమవుతాయి. ఆ తర్వాత రెండో భాష, మూడో భాష (ఆంగ్లం), గణితం, సైన్స్ (ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్), సామాజిక శాస్త్రం పరీక్షలు వరుసగా నిర్వహిస్తారు. ఏప్రిల్ 13న చివరిగా సోషల్ స్టడీస్ పరీక్షతో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎక్కువ భాగం పరీక్షలు జరుగుతాయని బోర్డు స్పష్టం చేసింది. సైన్స్ అంశాలకు సంబంధించిన పరీక్షలకు నిర్ణీత సమయం కొద్దిగా భిన్నంగా ఉంటుందని అధికారులు తెలియజేశారు. వృత్తి విద్య (వొకేషనల్) విద్యార్థులు, ఓపెన్ స్కూల్ విద్యార్థులకు కూడా ఇదే షెడ్యూల్ వర్తిస్తుందని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని బోర్డు అధికారులు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రశ్న పత్రాల గోప్యతకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే హాల్‌టికెట్ల పంపిణీ, పరీక్ష కేంద్రాల కేటాయింపును ముందుగానే పూర్తి చేస్తామని తెలిపారు. విద్యార్థులు పరీక్షల టైమ్‌టేబుల్‌ను గమనించి, ప్రణాళికబద్ధంగా చదువు కొనసాగించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడమే లక్ష్యంగా ఈ షెడ్యూల్‌ను రూపొందించినట్లు బోర్డు స్పష్టం చేసి

# జపాన్‌లో భారీ భూకంపం..

-మొదటిపేజీ **తరువాయి:** జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 9.13 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీకృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హెుక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫెక్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకంపాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయమైన విధ్వంసాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునామీలు ఎంత వినాశకరమైనవో జపాన్‌కు బాగా తెలుసు. 2011 టోహెూలో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారుణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణించినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది. ఈ ప్రమాదం పరిణామాలు కనీసం 2051 వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.

# తెలంగాణలో చలి పంజా..

-మొదటిపేజీ **తరువాయి:** తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై దృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష్ఠ ఉష్ణోగ్రత సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, రంగారెడ్డి ఉన్నాయి.ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

# నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

-మొదటిపేజీ **తరువాయి:** లోక్‌సభలో 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ సందర్భంగా తన ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నన్ను కూర్చోబెట్టేది ఎవరు? ఎవరు కూర్చోబెడతారు?" అంటూ వారిపై విరుచుకుపడ్డారు. "ఏం మాట్లాడుతున్నారు మీరు... కూర్చోండి!" అని గట్టిగా హెచ్చరించారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని సభ్యులను శాంతపరచాల్సి వచ్చింది. సోమవారం లోక్‌సభలో 'వందేమాతరం' అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ గీతమైన 'వందేమాతరం'ను ముక్కలు చేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచే ఈ అన్యాయం మొదలైందని విమర్శించారు. వందేమాతరం గీతానికి జరిగిన అన్యాయం కేవలం ఒక పాటకు మాత్రమే కాదని, యావత్ స్వతంత్ర భారత ప్రజలకు జరిగిందని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని నరేంద్ర మోదీ ఈ చర్చను ప్రారంభిస్తూ వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. వందేమాతరం వందేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో కాంగ్రెస్ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అణచివేసిందని విమర్శించారు. ఈ చర్చపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. నెహ్రూను విమర్శించడానికి సమయం కేటాయించడం మానేసి, ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని ఆమె సూచించారు.

## దుదియా తండా గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి లావూరి రమాదేవి శ్రీనివాస్

-ప్రతి పేదింటి చెల్లి పెళ్లి కోసం శీనన్న పసుపు కుంకుమ కానుక

-గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం హెల్త్ క్యాంపులు

-ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం

చిలుకూరు: డిసెంబర్ 09(తెలంగాణ పత్రిక)



దుదియా తండా గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా విద్యావంతురాలైన యువ మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రావూరి రమాదేవి శ్రీనివాస్ ప్రతి ఇంటింటా గడప గడప ప్రచారంలో మాట్లాడుతూ. మీ అమూల్యమైన మీ విలువైన ఓటు తో సర్పంచిగా విజయం సాధించి గ్రామానికి చేయవలసిన అభివృద్ధి పనులను ముందుగా గ్రామ ప్రజలకు తెలియపరుస్తూ గ్రామ ఆడబిడ్డగా గ్రామ ప్రజలారా మీ అమూల్యమైన ఓటు ను బ్యాట్ గుర్తుపై వేసి గెలిపించి గ్రామ అభివృద్ధికై ప్రజలు తోడ్పాటు కాగలరని మీ గ్రామ ఆడబిడ్డగా విద్యావంతురాలిగా గ్రామ అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బానోత్ కృష? చైతన్య, మాజీ సర్పంచ్ బానోత్ నందలాల్, మాజీ సర్పంచ్ బానోత్ వాసు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లావుడియా రామ్ భాస్కర్ , భూక్యా లైలా మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రేంచి గుర్తు పై ఓటెయ్యండి మందుల నాగయ్యని గెలిపించండి

-వార్డులలో ముమ్మర ప్రచారం
- రేంచి గుర్తు పై ఓటు వేసి మందుల నాగయ్య అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం.

కోదాడ :డిసెంబర్ 09 (తెలంగాణ పత్రిక)

కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మందుల నాగయ్య మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి మందుల నాగయ్య మాట్లాడుతూ రేంచి గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామంలో కులమతాలకు, పార్టీలకు అతీతంగా అందరూ కలిసి నా వెంట నడుస్తున్నందుకు మీ అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. ప్రచారంలో భాగంగా గ్రామ ప్రజలతో పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు ముచ్చటించారు. ప్రచారంలో యువత, గ్రామ పెద్దలు, ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమ్మాటి వరప్రసాద్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే రఫీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, జై నరసింహారెడ్డి, ఓ రామక ృష్ణా రెడ్డి, మాజీ సర్పంచి యరగాని లక్ష్మయ్య, నాగరాజు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల దినోత్సవం లో అవమానించిన పిడి శ్రీలత

కామారెడ్డి ,డిసెంబర్ 9, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్. ఒక ప్రకటనలో మాట్లాడుతూ. డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవం లో దివ్యాంగులను అవమరించి చిన్న చూపు చూస్తూ దివ్యాంగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పిడి అధికారిని శ్రీలత దివ్యాంగుల దినోత్సవం సందరరేగా రంగారెడ్డి జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సరూర్ నగర్ స్టేడియంలో దివ్యాంగులకు సంబంధించిన క్రీడా పోటీలు నిర్వహించి జిల్లాలో ఉన్న స్థానిక దివ్యాంగులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాస్టల్స్ నుండి మానసిక దివ్యాంగులను. పిలిపించి



క్రీడలు నిర్వహించారు. వారికి అక్కడ అనుకూలంగా వాష్రూమ్స్ వీల్ చైర్స్ రాంపులు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని అలాంటివారిని తీసుకొచ్చి ఇబ్బంది పెట్టడం సరి కాదన్నారు.కలెక్టర్ కార్యాలయం లో స్థానికులు కానీ వారిని హాస్టల్స్ లో ఉండే వారితో దివ్యాంగుల దినోత్సవం జరపడం కరెక్ట్ కాదని స్థానికుడైన మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కు సంబంధించిన రామక ృష? అనే దివ్యాంగుడు స్వయం ఉపాధిలో రాణిస్తూ జాతీయ క్రీడల్లో వీల్ చైర్ క్రికెట్ లో 12 నేషనల్ వీల్ చైర్ బాస్కెట్బాల్ లో 5 నేషనల్ ఆడి ప్రతిభా సాధించి మన జిల్లాకే కాదు. మన రాష్ట్రానికి పేరు తెచ్చిన ఇలాంటి ప్రతిభవంతులైన దివ్యాంగులను. గుర్తించకుండా పిలిచి అవమానించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామక ృష? జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు రషీద్ సైదులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 10 మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు మద్యం దుకాణాలు మూసివేత

కామారెడ్డి ,డిసెంబర్ 9 ,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో ఈనెల 11 వ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందరరేగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే 10 మండలాల పరిధిలో నేటి సాయంత్రం 5:00 గంటల (17:00 %ష్టతీం%) వరకు మాత్రమే అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. ఆ తర్వాత బహిరంగ ప్రచారానికి అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల దశలు I, II & III ఎన్నికల ప్రచార ముగింపు సమయాల ప్రకటన రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎన్నికల దశలు-I, II మరియు III లకు సంబంధించి ఎన్నికల ప్రచారం ముగిసే తేదీలు, సమయాలు క్రింది విధంగా నిర?యించబడినవి:

1. దశ - I

ఎన్నికల ప్రచారం 09.12.2025 సాయంత్రం 5.00 గంటలకు ముగియవలసి ఉంటుంది.

2. దశ - II

ఎన్నికల ప్రచారం 12.12.2025 సాయంత్రం 5.00 గంటలకు ముగియవలసి ఉంటుంది.

3. దశ - III

ఎన్నికల ప్రచారం 15.12.2025 సాయంత్రం 5.00 గంటలకు ముగియవలసి ఉంటుంది.

పోలింగ్ తేదీలకు 48 గంటల ముందు అమల్లోకి వచ్చే 'నిశ్శబ్ద కాలం నిబంధనల ప్రకారం, పై తేదీల తర్వాత ఎటువంటి విధమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదు. ఉల్లంఘన జరిగిన పక్షంలో ఎన్నికల నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడును. నిషేధాజ్ఞల అమలు: ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే 10 మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి (Sec 163 BNSS) అమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. మద్యం దుకాణాలు బంద్: ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. పోలింగ్ వివరాలు: పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించబడుతుంది ఓట్ల లెక్కింపు: పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11న) సాయంత్రం ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి జరుగుతుంది.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 09

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్(టోనీ)మాట్లాడుతూ.. మన దేశ మాజీ ప్రధాని అయినటువంటి రాజీవ్ గాంధీ అలాగే ఇందిరాగాంధీ కోడలైన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన రోజున వేడుక జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలియజేస్తూ ఆమె పుట్టినరోజు సందరరేగా మండపల్లి చౌరస్తాలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవడంతో పాటు ఆమె దేశానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న ఎన్ని ప్రభుత్వాలు మారిన తెలంగాణ రాష్ట్రాన్ని



ఇవ్వకపోగా కాలయాపన చేస్తూ వచ్చాయని,రెండు తెలుగు రాష్ట్రాల్లో నష్టం జరుగుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి ప్రత్యేక ధన్యవాదాలుతెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది యువత విద్యార్థులు ప్రజలు కుల సంఘాల పెద్దలు చిన్న పెద్ద అని తేడా లేకుండా ఉద్యమంలో పాల్గొని తమ ప్రాణాలను పోగొట్టుకొని ఉద్యమం దిశగా విద్యార్థులు యువత అన్ని రాజకీయ పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చి తెలంగాణ నినాదంతో ఉవ్వెత్తున ఉద్యమం చెలరేగడంతో నా కనుల ముందే నా ప్రజలు ఉద్యమం చేపట్టి ప్రాణాలు పోతున్నాయని గ్రహించి ఇకనైనా ప్రాణ నష్టం జరగకూడదని పార్లమెంటులో కొన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించిన తెలంగాణ ప్రజల ప్రాణాలను ద ృష్టిలో పెట్టుకొని బిల్లు పాస్ చేయించి తెలంగాణ ఇచ్చిన ఘనత అమ్మ సోనియాగాంధీకే దక్కిందని కొనియాడుతూ ఆమె పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి జన్మదిన వేడుకల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగమ్ గౌడ్,చుక్క శేఖర్,మునిగల రాజు,బైరేనేని రాము,సత్తు శ్రీనివాస్ రెడ్డి,కొత్త రవి, భాస్కర్ గౌడ్,శేఖర్, ఎగుర్ల ప్రశాంత్,బండిపరశు రాములు,సుద్దాల కరుణాకర్,బండి పరశు రాం,మీరాలశ్రీనివాస్, రాపెల్లిఆనందం,రెడ్డి పరశు రాములు,నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మానవ హక్కుల పట్ల అవగాహన అవసరం

లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,డిసెంబర్ 9,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రతి సంత్సరం డిసెంబర్10నాడుజరుపుకుంటారు. యూ.ఎన్ ఓ 1948 నుంచి విశ్వమానవ హక్కుల ప్రకటననుఅనుసరించినిర్వహి స్తారు.2025 హ్యూమన్ రైట్స్ వాచ్ వారి వార్షిక సమీక్ష యా వరేజ్ గా 100 కంటే ఎక్కువ దేశాలలో మానవ హక్కుల పరిస్తితులు ప్రబుత్వం,శిక్ష, హక్కుల ఉల్లంఘనలు,స్వేఛ్ఛాహక్కులహానలు,నిరాశ్రయులు సమస్యలు వంటివి వివరిం చింది.ఎచ్. ఆర్.డబ్ల్యూ నివేది క ప్రకారంఅంతర్జాతీయహక్కు ల చట్టాలు,నార్ప్మిరస్కరించ కుండాస్వేఛ్ఛాసంఘటనలు ,శాంతి పూర్వక సమావేశాల హక్కులు రక్షణ వ్యవస్థలను పునరుద్ధరించాలి.మానవ హక్కుల పరిరక్షణ లో ఇబ్బం దులు పరిణామాలు గమనిస్తే కొన్ని దేశాలలో స్మార్ట్ ఫోన్ ల పై నిషేధం విధించడం, నేపాల్




తిరుగు బాటుకారణం అయ్యింది,టెర్రరిజం పేరుతో వ్యక్తుల గోప్యత హక్కులకు వ్యక్తికర ణకు జాతీయ భద్రత అడ్డం కులకు కారణమవుతుంది.కొన్ని దేశాల్లో వర్తమాన ఘర్షణలు, సాయుధ జోక్యాలు వలసలు ఒత్తిడి,వలస శరణార్థుల కేసు లు,మానవ హక్కుల గణనీయ సవాళ్ళుగానిలిచాయి.హక్కుల పరిరక్షణ సంస్థలు ప్రజాస్వా మ్య సంస్కృతులు అంగీకారం మరియు బాధ్యత యుత సంస్థలు ఇవన్నీ ఈ అస్థిర కాలం లో మరింత అవసరం అయిపోయాయి.ప్రతి ఒక్కరి హక్కు వ్యక్తిగత సామాజిక




వాతావరణం సంబంధమైన హక్కులు 2025 లో సాధా రణమైన వాటి తో పై విషయా లు కూడా అవశ్యం2025 యొక్క ప్రధాన ఉద్దేశ్యం వ్యక్తులుసమాజలుప్రభుత్వాలు అందరం కలిసి హక్కులు రోజువారిజీవితంగాచూడాలి.హక్కుల పరిరక్షణ కేవలం చట్టాల్లో కసదు మన సంస్క ృతి,మన చర్యల్లో ఉండాలి.

# కామారెడ్డిలో దొంగల ముఠా అరెస్ట్

-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి , డిసెంబర్ 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తారు. తాళాలు పగులగొట్టి ఇళ్లు దోచేస్తారువెళ్తూవెళ్తూఆ ఇంటి ముందు గడ్డపారలు వదిలి వెళ్తారు.. ఇలా వరుస చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసిరిన దొంగల ముఠాను కామారెడ్డి పోలీసులు ఎట్టకేలకు కటకటాల వెనక్కి నెట్టారు. ఈ మేరకు ఎస్పీ రాజేష్చంద్ర మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందరరేగా ఎస్పీ మాట్లాడుతూతాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో ఈనెల 12న ఓ ఇంటి తాళాన్ని గడ్డపారతో పగులగొట్టి ఇంట్లోని బీరువాలో బంగారం, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లిన ఘటన జరగగా కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. డీఎస్పీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సీఐ సంతోష్ , గాంధారి, తాడ్వాయి"

# చండూరులో ఘనంగా దీక్షా విజయ్ దివస్



చండూరు తెలంగాణ పత్రిక డిసెంబర్ 9

తెలంగాణ వచ్చుడో కే.సీ.ఆర్ సచ్చుడో అని ఆమరణ నిరాహార దీక్షకు పూనుకుని, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నాయకుడే ముఖ్యమంత్రిగా పదేండ్ల పాటు బీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి రోల్ మోడల్ చేసిన కే.సీ.ఆర్ పేరు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మాజీ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దీక్ష విజయ్ దివస్ ను చండూరు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, క్షీరాభిషేకం చేసి గాలిలోకి గులాబీ బెలూన్లు ఎగురవేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల వెంకన్న చంద్రకళ, అన్నెపర్తి శేఖర్, కొత్తపాటి సతీష్, కోడి వెంకన్న, పెద్దగోని వెంకన్న, బొమ్మరబోయిన వెంకన్న, పున్న సైదులు, రావిరాల నగేష్, గుంటి వెంకటేశం, తేలుకుంట్ల జానయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, మండల పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ పల్లెగూడెంలో సృజన ఏకగ్రీవ సర్పంచ్ అభినందనల వెల్లువ



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 9 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో సర్పంచ్‌గా చుండూరి స ృజన క ృష? ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామ ప్రజలు ఏకగ్రీవ నిర?యం తీసుకోవడంతో ఎన్నిక ప్రక్రియ హర్షాతిరేకాల మధ్య ముగిసింది. ఈ సందరరేగా సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన స ృజనను బి. లాలు దంపతులు, కరాటే వేణు, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివ ృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం తమ పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు.